1

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

ఆదివారం | సెప్టెంబర్ 01. 2024 | www.navatelangana.com

రేపు సీపీఐ(ఎం) జిల్లా ప్లీనరీ సమావేశం

నవతెలంగాణ-క్లాక్‌టవర్



సీపీఐ(ఎం) నలగొండ జిల్లా ప్లీనరీ సమావేశం సెప్టెంబర్ 2 సోమవారం ఉదయం 10 గంటలకు మిర్యాలగూడలో జరుగుతుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్లీనరీ సమావేశానికి పార్టీ గ్రామ శాఖా కార్యదర్శులు, మండల కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు. కార్యకర్తలు తప్పకుండా హాజరు కావాలని చెప్పారు. ముఖ్య అతిథులుగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి హాజరవుతున్నారని అన్నారు. సభ్యులందరూ సకాలంలో హాజరుకావాలని కోరారు.

సొంత నిధులతో బోరు వేయించిన మంత్రి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



నల్లగొండ మండలం మేళ్ల దుప్పలపల్లి గ్రామంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినీ మటో గ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి తన సొంత ఖర్చులతో ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం శనివారం బోర్ వేయించారు. మంత్రి ఇటీవల గ్రామానికి రాగ ప్రజలు నీటి సమస్యపై మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీంతో మంత్రి వెంటనే తన సొంత ఖర్చులతో బోరు వేయిస్తానని ఇచ్చిన హామీ మేరకు బోర్ వేశారు. మాజీ ఎంపీపీ మనిమద్దె సుమన్ కొబ్బరికాయ కొట్టగా బోరు ప్రారంభించారు.

ప్రమాదకరంగా సంగారం పాఠశాల భవనం...!

- కూల్చేసిన పాఠశాల పైకప్పు
- ఒకే గదిలో పిల్లలు, టీచర్లు
- వర్షాలకు చుట్టూ నానిపోతున్నగోడలు
- భయాందోలనలో గ్రామస్తులు

నవతెలంగాణ-పెద్దవూర



ప్రభుత్వ విద్యబలోపేతానికి కృషి చేస్తాం..సర్కారు బడులను కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చి దిద్దుతామని నిత్యం ప్రభుత్వ పెద్దలు చెప్పుకొస్తున్న మాటలు క్షేత్ర స్థాయిలో అమలుకు నోచుకోవడం లేదు. ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలు కల్పించి విద్యార్థులకు ఏ లోటు లేకుండా విద్యబోధన జరిగేలా చూస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీలను నమ్మి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించిన తల్లిదండ్రులు ప్రస్తుత పరిస్థితులను చూసి తీవ్ర అసహనానికి గురవుతున్నారు. మండలంలో ప్రభుత్వ పాఠశాలల నిర్వాహణ అస్తవ్యస్తంగా తయారైంది. ఏండ్లు గడుస్తున్నా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు మెరుగుపడడం లేదు. పాఠశాలలు ప్రారంభమై రెండు నెలలు దాటినప్పటికీ ఇంకా విద్యార్థులకు పూర్తి స్థాయిలో సౌకర్యాలు అందలేదు. రెండేండ్ల కిందట ప్రారంభించిన 'మన ఊరు-మన బడి' పనులు సైతం అసంపూర్తిగానే నిలిచిపోయాయి. పెద్దవూర మండలం సంగారం గ్రామంలో ప్రాథమికపాఠశాలకు భవనం మనఊరు-మన బడిలో భాగంగా గత ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. అయితే కాంట్రాక్టర్ కొత్తగా స్కూల్ నిర్మాణం చేయాల్సింది పోయి రెండు గదులలో ఒక గదిని పై కప్పు కూలగొట్టి ఆ గోడలపై స్లాబ్ వేయాలని చూడగా గ్రామస్తులు గమనించి కొత్తగా ఫిల్లర్లు వేసి నిర్మించాలని అడ్డుకున్నారు.దీంతో రెండేండ్లుగా నిర్మాణ పనులు ఆగిపోయాయి. ఒక గది కూల్చి వేయగా రెండవ గదిలో 14 మంది విద్యార్థులు, ఇద్దరు టీచర్లు ఉంటూ విద్యార్థులకు బోధన చేస్తున్నారు.అయితే ఆగది చుట్టూ వర్షానికి గోడలు నానిపోయి ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని గ్రామస్తులు భయాందోలన చెందుతున్నారు. ఇప్పటికే ఆగది అక్కడక్కడ వర్షానికి కురుస్తుంది. కనీసం విద్యార్థులు, ఉపాధ్యాయులు చేతులు శుభ్రం చేసుకునేందుకు నీళ్లు లేవు, బాత్ రూములు, టాయిలెట్స్ లేవు. నిర్మాణం మధ్యలోనే ఆగిపోయింది. దీంతో టీచర్లు, విద్యార్థులు ఇబ్బందుపడుతున్నారు.వీటికి తోడు స్కూల్ గ్రాంట్లు సకాలంలో మంజూరు గాక పాఠశాలల నిర్వాహణ భారం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులపై పడుతున్నట్లు తెలుస్తుంది.వసతులు లేక విద్యార్థులకు ఆశించిన స్థాయిలో విద్యాబోధన జరగడంలేదనే చర్చ జరుగుతుంది.ఇప్పటికైనా సంభందిత అధికారులు పాఠశాల నూతన భవనం నిర్మాణం చేసి కనీస వసతులు కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయంపై ఎంఈఓను వివరణ కోరగా గతం లో



మనఊరు-మనబడిలో భాగంగా కొత్త స్కూల్ నిర్మాణం కోసం కూల్చివేశారు. తర్వాత ధులు చాలవని వదిలేశారు. అమ్మ ఆదర్శ కమిటీలలో భాగంగా కొత్త స్కూల్ మంజూరులో వుందని తెలిపారు.

వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- అధికారులు అందుబాటులో ఉండి సహాయ, సహకారాలు అందించాలి
- కలెక్టర్ నారాయణరెడ్డి

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్



జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి కోరారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అవసరమైనచోట సహాయ సహకారాలు అందించాలన్నారు. వర్షాల పట్ల ప్రజలను అప్రమత్తం చేస్తూ అధికారులకు సూచనలు చేస్తూ ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మట్టి మిద్దెలు, కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్న ఇండ్లలో ఎవరూ నివాసం ఉండవదని సూచించారు. మున్సిపల్, గ్రామపంచాయతీ అధికారులకు తెలియజేస్తే అవసరమైతే తక్షణమే వసతి, సహకారం అందిస్తారని పేర్కొన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు, మూసి ప్రాజెక్టుల గేట్లు తెరిచినందున లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రాజెక్టు పరివాహక ప్రాంతాలు, నది పరివాహక ప్రాంతాలలో నీటిలోకి ఎవరు వెళ్లొద్దని, పశువులను సైతం నీటిలోకి తీసుకెళ్లొద్దని పేర్కొన్నారు. ఈత కొట్టేందుకు యువత నదులు ప్రాజెక్టుల వద్ద నీటిలోకి దిగవద్దని, మత్స్యకారులు చేపలు పట్టేందుకు నీళ్లలోకి వెళ్ళవద్దని, పిల్లలు, పెద్దలు నీటి ప్రాంతాల వద్ద సెల్ఫీలు దిగేవారు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. వర్షం కారణంగా విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్ల కు షార్ట్ సర్క్యూట్ వచ్చేందుకు అవకాశం ఉన్నందున వాటికి దగ్గరగా వెళ్లరాదని సూచించారు. మున్సిపల్ అధికారులు ఎక్కడైనా నీరు నిలువ ఉంటే తక్షణమే నీరు నిలువ లేకుండా చర్యలు తీసుకోవాలని, పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాలని సూచించారు. కల్వర్టులు, రోడ్లు పొంగిపొర్లుతున్నట్లయితే వాటిని దాటే సాహసం ఎవరు చేయొద్దని, ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు అలాంటి ప్రదేశాలలో తక్షణమే హెచ్చరిక బోర్డులు, బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు.వర్షం వల్ల రోడ్లపై చెట్లు విరిగిపడినట్లయితే తక్షణమే తొలగించాలని సూచించారు.నీటిపారుదల, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు వర్షాల కారణంగా చెరువులు, కుంటలు ఎక్కడైనా నిండి తెగిపోయేందుకు ఆస్కారం ఉన్నచోట తక్షణమే వాటిని గుర్తించి రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.వర్షం వల్ల రైతులు పంటలు నష్టపోకుండా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సరైన సూచనలు, సలహాలు ఇవ్వాలని, వర్షాల కారణంగా సీజనల్ వ్యాధుల బారిన పడిన ప్రజలకు తక్షణ చికిత్స అందించేందుకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన మందులు, మెడికల్ కిట్లు సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉండి అవసరమైనచోట సహాయక చర్యలను చేపట్టాలని, జిల్లా, మండల, గ్రామస్థాయి అధికారులు అందరూ జిల్లా యంత్రంగానికి అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

సీపీఎస్ రద్దు ఎప్పుడు..?



- సీపీఎస్ రద్దుకోసం ప్రచార జాతాలు
- ఆ ఊసే ఎత్తని ప్రభుత్వం.. ఆందోళన బాటలో ఉద్యోగులు
- సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా నిరసన ప్రదర్శనలు

నవతెలంగాణ-నకిరేకల్

సీపీఎస్ రద్దు నాడు కాంగ్రెస్ ఎన్నికల ఎజెండాగా మారింది. సీపీఎస్‌ను రద్దు చేస్తామన్న హామీతోనే కాంగ్రెస్ పార్టీ గతంలో రాజస్థాన్‌లో అధికారంలోకి వచ్చింది. ఛత్తీస్‌గఢ్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల్లోనూ ఇదే హామీనిచ్చింది. కాంగ్రెస్ మిత్రపక్షమైన జేఎంఎం అధికారంలో ఉన్న జార్ఖండ్‌లోనూ ఓపీఎస్‌ను అమలుచేస్తున్నారు. ఆయా రాష్ట్రాల్లో ఉద్యోగులకు పాత పెన్షన్ పేమెంట్ ఆర్డర్లు సైతం ఇచ్చారు. తెలంగాణలో సీపీఎస్ రద్దు నినాదంతోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కానీ సీపీఎస్‌ను రద్దుచేయలేదు. సీపీఎస్ అనేది కేవలం ఉద్యోగి చందా ఆధారిత స్కీం. ఈ పథకంలో ఉద్యోగుల మూలవేతనం, డీఏల నుంచి ప్రతి నెలా 10శాతం చొప్పున కట్ చేస్తారు. ప్రభుత్వం కూడా మరో 10శాతం చందాను జమ చేస్తుంది. ఈ మొత్తాన్ని ఎన్‌పీఎస్- ఎన్ఎస్‌డీఎల్‌కు బదిలీ చేస్తారు. అక్కడ ఉద్యోగికి పర్మినెంట్ రిటైర్‌మెంట్ అకౌంట్ నెంబర్ (ప్రాన్)లో ఈ మొత్తాన్ని జమచేస్తున్నారు. దీనిని ఎన్ఎస్‌డీఎల్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకున్న బ్యాంకులకు బదిలీచేసి, అక్కడినుంచి స్టాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారు.

భరోసా లేని పెన్షన్...!

సీపీఎస్ ప్రకారం, ఉద్యోగి రిటైర్ అయిన తర్వాత 60శాతం సొమ్మును చెల్లించి, మిగతా 40శాతం సొమ్మును స్టాక్ మార్కెట్‌లో కొనసాగిస్తూ లాభనష్టాలతో కలిపి ఎంతోకొంత పెన్షన్ రూపంలో చెల్లిస్తారు. షేర్లు నష్టాల్లో కొనసాగితే పెన్షన్ మొత్తం మైనస్‌లోకి పోతుంది. స్టాక్ మార్కెట్ ఒడిదొడుకులు, షేర్ల పెట్టుబడుల్లో ఉద్యోగులకు ఎలాంటి హక్కులు లేకపోవడంతో రిటైర్ అయిన ఉద్యోగులకు నెలకు రూ. 1,800-2,000 పెన్షన్ కూడా అందడం లేదు. దీంతో రిటైర్మెంట్ తర్వాత ఉద్యోగులకు సామాజిక భద్రత ఉండటం లేదు. సీపీఎస్‌తో ఉద్యోగులకు తీరని నష్టం కలుగుతున్నది. పెన్షన్‌పై భరోసా లేకుండా పోతున్నది. ఈ విధానంపై ఉద్యోగుల్లో ఆందోళన వ్యక్తమవుతున్నది. ఉద్యోగులంతా ఈ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. కేంద్రం పీఎఫ్ఆర్డీఏ చట్టాన్ని రద్దుచేయాలి. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకిచ్చిన హామీ మేరకు సీపీఎస్‌ను రద్దుచేసి,పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి త్వరగా స్పందించి సీపీఎస్ రద్దుచేసి ఓపీఎస్ అమలు చేయాలని కోరుతున్నారు. సెప్టెంబర్ 1న ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఉమ్మడిగా రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా, డివిజన్ కేంద్రాలలో నిరసనలకు పిలుపు నిచ్చింది. ఉద్యోగుల సహకారంతోనే తాము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని సీఎం రేవంత్‌రెడ్డి పలుమార్లు చెప్పారు. ఉద్యోగుల చిరకాల వాంఛను నెరవేర్చి ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఉద్యోగులు కోరుతున్నారు.

పెన్షన్ భిక్ష కాదు.. ఉద్యోగి హక్కు

టి.నర్సింహమూర్తి (అధ్యక్షులు టీఎస్ యూటిఎఫ్,నకిరేకల్)



పెన్షన్ ఉద్యోగి హక్కు, యజమాని దయాదాక్షిణ్యాల మీద ఇచ్చే భిక్ష కాదు. ఉద్యోగి సమర్థవంతంగా పని చేసిన సర్వీస్‌కు రావలసిన ప్రతిఫలం పెన్షన్. వృద్ధాప్య దశలో నిస్సహాయంగా వదిలేయకుండా ఇచ్చే హామీ.పెన్షన్ అనేది ఒక సామాజిక భద్రతా చర్య. ప్రభుత్వాలు గౌరవంగా ఇచ్చేది కాదు. అది ఉద్యోగుల హక్కు.పాలకుల పాత పెన్షన్ అమలు చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని చిత్తశుద్ధితో అమలు చేయాలి.

జిల్లాలో పశువులెన్ని..?

- పశుగణనకు యంత్రాంగం సిద్ధం
- నేటి నుంచి ప్రక్రియ మొదలు
- ఎన్యుమరేటర్లకు, సూపర్వైజర్లకు పూర్తయిన శిక్షణ
- ఆఫ్‌లైన్‌కు చెల్లుచీటి.. అంతా ఆన్‌లైన్‌లోనే..

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



జిల్లాలో పశుగణన చేపట్టేందుకు జిల్లా పశుసంవర్ధన శాఖ సిద్ధమైంది. గేదెలెన్ని, గొర్రెలెన్ని, కుక్కలెన్ని ఇలా వివిధ రకాల పెంపుడు జంతువుల వివరాలను పక్కాగా నమోదు చేయనుంది. ఇప్పటికే గణకులు (ఎన్యుమరేటర్లు), సూపర్వైజర్లకు శిక్షణ పూర్తయింది. సెప్టెంబర్1 నుంచి డిసెంబర్ 31వరకు పశుగణన సాగనుండగా అందుకు సంబంధించిన కార్యాచరణతో పాటు విధి విధానాలు వివరించనున్నారు. యాప్ లోనే వివరాలను నమోదు చేయాల్సి ఉండగా ఎలా నమోదు చేయాలి, దాని వినియోగ తీరుపై అధికారులకు ఇచ్చిన శిక్షణలో వివరించారు.

పశుగణన ఎందుకంటే..

ప్రభుత్వ పథకాల క్రమంలో లబ్దిదారుల గుర్తింపు, ఇతర అవసరాల క్రమంలో కేంద్ర ప్రభుత్వం ఐదేళ్లకోసారి పశుగణన నిర్వహిస్తోంది. పెంపుడు జీవులన్నీ లెక్కలో నమోదు చేయడం అఖిల భారత పశు గణనలో భాగం. పశువులతో పాటు వాటి యజమానులు, ఆదాయం, విద్యార్హత, కోళ్ల ఫారాల సంఖ్యపైన ఆరా తీయనున్నారు. ఐదేళ్ల కోసారి పశుగణన చేపడుతుండగా వాస్తవానికి 2023లోనే గణన జరగాల్సి ఉండగా అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల క్రమంలో వాయిదా పడింది. గణకులు ఇంటింటికి వెళ్లి పశువుల సంఖ్య, వాటి స్థితిగతుల గురించి పూర్తి వివరాలు సేకరిస్తారు. గ్రామాల్లో, పట్టణాల్లో పశువుల సంరక్షణకు యజమానులు చేపడుతున్న పద్ధతులను కూడా సర్వేలో నమోదు చేయనున్నారు. ఇప్పటివరకు 20సార్లు దేశవ్యాప్తంగా పశువుల గణనకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. ప్రస్తుతం చేపడుతున్నది 21వది.

ఆఫ్‌లైన్‌కు చెల్లుచీటి.. అంతా ఆన్లైన్లోనే

ప్రతిసారీ గణన ఆఫ్లైన్‌గా సాగేది. ఈ సారి కాగిత రహితంగా వివరాలు సేకరించాలని నిర్ణయించారు. గతంలో ఒక్కో ఇంటికి రూ.6.50 చెల్లించగా పశువులున్న వివరాలను నమోదు చేసినందుకు రూ.7.50 సర్వే సిబ్బందికి చెల్లించారు. ప్రస్తుత గణనకు గ్రామీణ ప్రాంతాలలో సూపర్వైజర్లకు రూ.1.66, ఎన్యుమరేటర్లకు రూ. 9.94, పట్టణ ప్రాంతాలలో సూపర్వైజర్లకు రూ.1.36, ఎన్యుమరేటర్లుకు రూ.8.15 చెల్లించనున్నారు. గణన నమూనా ఫారంలో 71 కాలమ్లను యాప్లో పొందుపర్చారు. ఆవులు, గేదెలు, కుక్కలు, కుందేళ్లు, ఎద్దులు, దున్నపోతులు, గొర్రెలు, మేకలు, కోళ్లు ఇలా వివిధ రకాల వాటిని ఆయా కాలమ్లలో నమోదుచేయనున్నారు. అలాగే ప్రత్యేక నమూనాను మాన్యువల్‌గా పొందుపర్చాల్సి ఉంటుంది. ట్యాబ్ లో నమోదు చేసిన ప్రతిది రాష్ట్రం, దేశస్థాయిలో అనుసంధానమవుతుంది. జిల్లాలో రెవెన్యూ గ్రామ పంచాయతీలు 566ఉండగా.. మొత్తం నివాసాలు 401728 ఉండగా.. సర్వే సిబ్బంది 218 ఉన్నారు.

20వ పశుగణన ప్రకారం..

నల్లగొండ జిల్లాలో గొర్రెలు 11,15,617, మేకలు 3,44,772, గేదెలు 3,17,279, ఆవులు, ఎద్దులు 2,06,585, దేశీకోళ్లు, లేయర్ కోళు కలిపి 44,33,639, పందులు 7,602, కుందేళ్లు 354, పెంపుడు కుక్కలు 11,895

218 మంది సిబ్బంది..

ఈ గణనకు సంబంధించి 59 మంది సూపర్వైజర్లు, 159 మంది ఎన్యుమరేటర్లను కేటాయించారు. ఇప్పటికే వారికి శిక్షణ పూర్తయింది.

ప్రజలు సహకరించాలి :డాక్టర్ వి. సదానందం (జిల్లా పశుసంవర్ధన శాఖ అధికారి)

పాలకులు ప్రణాళికలు తయారు చేయడానికి పశుగణన ఉపయోగపడుతుంది. ఆసుపత్రులు, వైద్యులు ఎంతమంది ఉండాలో తెలుస్తుంది. అంతేకాకుండా రాష్ట్రంలో, దేశంలో పాల ఉత్పత్తి మాంసం ఉత్పత్తి ఎంతో తెలుసుకోవచ్చు. దానిని బట్టి ప్రణాళికలు తయారు చేయడానికి వీలుగా ఉంటుంది. ప్రజలు పశుగననకు పూర్తిగా సహకారం అందించాలి. తమ వద్ద ఉన్న పశువుల సంఖ్యను కరెక్ట్ గా చెప్పాలి.

గ్రామాలలో ఆరోగ్య శిబిరాలు నిర్వహించండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ప్రమీల

నవతెలంగాణ నకిరేకల్



సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్న తరుణంలో గ్రామాలలో ఆరోగ్య శిబిరాల నిర్వహించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల డిమాండ్ చేశారు. శనివారం స్థానిక అమరవీరుల స్మారక భవనంలో ఆ పార్టీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వ్యాధులు వ్యాప్తి రోజు రోజుకు పెరుగు తుందన్నారు. పట్టణాలు, గ్రామాల లో ప్రజలు విష జ్వరాలతో అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులు రోగులతో కిటకిటలాడుతున్నాయన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మందుల కొరత, మౌలిక సదుపాయాల కొరత, వైద్య సిబ్బంది కొరత ఉందన్నారు. జ్వర బాధితులు ఉన్న గ్రామాలలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బోల నర్సింహారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు, పట్టణ కార్యదర్శి వంటేపాక వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నల్లగొండ జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల నార్కట్‌పల్లి మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాసిల్దార్ ఎల్ వెంకటేశ్వరవు కోరారు. శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో మండల పరిధిలోని ప్రజలకు ఏమైనా అత్యవసర సహాయం అవసరం వున్నచో సహాయక చర్యలను చేపట్టుటకు గాను తహసీల్దార్ కార్యాలయం నందు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి (24) గంటలు అధికారులు అందుబాటులో ఉంటారని చెప్పారు. సంప్రదించవల్సిన వివరములు డి. శివ కుమార్, జూనియర్ సహాయకులు ఉదయం 6.00గం నుండి సాయంత్రం 6.00 గం. సెల్ నెం.9885172336. డి.కృష్ణ, రికార్డ్ అసిస్టెంట్ సాయంత్రం 6.00 గం., నుండి ఉదయం 6.00 గం., వరకు సెల్ నెం. 9542832278 సంప్రదించాలని కోరారు.

రోజంతా వాన

- అల్పపీడన ప్రభావంతో జిల్లా అంతట కురుస్తున్న వర్షం
- అత్యధికంగా మిర్యాలగూడలో.. అత్యల్పంగా చిట్యాలలో

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావానికి నల్లగొండ జిల్లా అంతటా వర్షాలు కురుస్తున్నాయి. శుక్రవారం మధ్యాహ్నం నుండి మొదలై శనివారం ఎడతెరిపిలేకుండా కురుస్తూనే ఉంది. కొన్నిచోట్ల ఓ మోస్తరుగా మరికొన్నిచోట్ల భారీగా వర్షపాతం నమోదైంది. ఈ కారణంగా జనజీవనానికి అంతరాయం ఏర్పడింది. కాగా ఈ వానలు పంటలకు ఉపయోగకరంగా ఉండనుంది. అధిక ఉష్ణోగ్రతల కారణంగా చాలాచోట్ల పంటలు ఏపుగా ఎదగలేదు. ప్రస్తుతం వాతావరణం చల్ల బడడం, నీటి కొరత తీరడంతో రైతులకు ఉపశమనం లభించింది. నీటికుంటలు నిండుగా కళకళలాడుతుండడంతో పంటలకు రసాయనాల పిచికారీకి నీటి సమస్య తీరింది. ఉద్యానవన పంటలకు కూడా ఈ వర్షాలు ఎంతగానో ఉపయోగపడతాయి. కాగా మిర్యాలగూడలో అత్యధికంగా 15.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా, అత్యల్పంగా చిట్యాల మండలంలో 2.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. కాగా నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 8.1 మిల్లీమీటల సగటు వర్షపాతం నమోదయింది.

యంత్రాంగం అప్రమత్తం.

వర్షాల నేపథ్యంలో నల్లగొండ జిల్లాలో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా కంట్రోల్ రూమ్‌ను, కాల్ సెంటర్ ను అధికారులు ఏర్పాటు చేశారు. నల్లగొండ డివిజన్ కి సంబంధించి నల్లగొండ ఆర్డిఓ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటుచేసి ఇద్దరు అధికారులను అందుబాటులో ఉంచారు. అత్యవసర పరిస్థితి ఏర్పడితే 9010670408, 8074522583 సంప్రదించాలని ఆర్డీవో పేర్కొన్నారు. నల్లగొండ మున్సిపల్ కార్యాలయంలో కూడా కాల్ సెంటర్ 91868220100 ను ఏర్పాటు చేశారు.

మండలాల వారిగా నమోదైన వర్షపాతం.

మిర్యాలగూడలో15.8 మీ.మీ, అడవిదేవులపల్లి 15.5, నిడ్మనూరు 15.2, దామెరచెర్ల 14.7, గుండ్లపల్లి 14.1, వేములపల్లి 12.1, కేతేపల్లి 11.9, తిరుమలగిరి సాగర్ 11.9, త్రిపురారం 11.8, నక్రేకల్ 11.1,పెద్దవూర 10.0, పిఏపల్లి 9.3,తిప్పర్తి 8.4, చందంపేట 8.2,శాలిగౌరారం 7.5,అనుముల 7.4, గుర్రంపోడ్ 6.7, మాడుగులపల్లి 6.3,కనగల్ 6.2,కొండ మల్లేపల్లి 5.9,నేరేడుగొమ్ము 5.8,దేవరకొండ 5.8,చింతపల్లి 4.8,నాంపల్లి 4.8,నార్కెట్‌పల్లి 4.7,మర్రిగూడ 4.7,నల్గొండ 4.2,మునుగోడు 3.6, కట్టంగూర్ 3.2,చండూర్ 3.2,గట్టుపాల్ 3.0,చిట్యాల 2.3, మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది.

ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

- అధికారులందరూ కార్యస్థానంలోనే ఉండాలి: కలెక్టర్ నారాయణరెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రానున్న మూడు రోజులు జిల్లాలో భారీ, అతి భారీ వర్షాలు కురిసేందుకు ఆస్కారం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో వర్షాల కారణంగా ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో శనివారం ఆయన జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. జిల్లా కేంద్రం మొదలుకొని గ్రామస్థాయి వరకు అధికారులందరూ కార్యాస్థానంలోనే ఉండాలని, ముందస్తు అనుమతి లేకుండా ఎవరైనా గైర్హాజరైనట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకుగాను ముఖ్యమైన కార్యాలయాలైన జిల్లా కలెక్టర్ కార్యాలయం తో పాటు ,ట్రాన్స్కో, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ఇరిగేషన్,మున్సిపల్, మండల కార్యాలయాలలో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయాలని, 24 గంటలు పని చేసే విధంగా సిబ్బందిని నియమించి 3 షిఫ్టులు ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్లను ప్రజలకు తెలిసే విధంగా మీడియా ద్వారా సమాచారం అందించాలని ఆదేశించారు. వసతి గృహాలలో ప్రత్యేకించి కేజీబీవీలు, మోడల్ స్కూల్ లలో వార్డెన్లు హాస్టల్లోనే ఉండాలని, విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, రక్షిత మంచినీటితో పాటు, ఆహారం కలుషితం కాకుండా చూడాలని చెప్పారు. అలాగే అన్ని వసతి గృహాలలో వార్డెన్లు హాస్టల్లోనే ఉండాలని, శానిటేషన్ తో పాటు, డ్రింకింగ్ వాటర్, భోజనం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. వర్షాలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులు ఇబ్బంది పడకుండా ఎక్కడైనా అవసరమైన చోట పాఠశాలకు సెలవులు ప్రకటించాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు.ఈ టెలి కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణ చంద్ర, ఆదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డిపిఓ మురళి, జెడ్పి సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, ఆర్డిఓ రవి, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు మాట్లాడారు.

లైంగిక సంబంధాన్ని అడ్డొస్తున్నాడని భర్త హత్య !

నవతెలంగాణ-క్లాక్‌టవర్

అక్రమ సంబంధానికి అడ్డొస్తున్నాడన్న నెపంతో భర్తను హత్యచేసిన మహిళను, ఆమె ప్రియుడిని అరెస్టు చేసి శనివారం కోర్టులో హాజరుపరిచినట్లు డీఎస్పీ శివరాంరెడ్డి తెలిపారు. వివరాల్లోకెళితే.. సూర్యాపేట జిల్లా, మోతె మండలము, రాయపాడు గ్రామానికి చెందిన ఓర్సు వెంకన్న(50) తన భార్య మైసమ్మతో కలిసి బ్రతుకు దేరువుకోసం 4 సం.ల క్రితం నల్గొండకు వచ్చి హైటెక్ కాలనీ, ముషంపల్లి రోడ్ ప్రక్కన ఖాలీ స్థలంలో గుడిసెలు వేసుకొని పట్టణంలో కూలి పనులు చేసుకుంటూ ఉన్నారు. గత కొంత కాలంగా మైసమ్మ, నల్గొండ మండలం వెలుగుపల్లి కి చెందిన కండే బిక్షం అనే వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకుంది. ఈ విషయం చుట్టుపక్కల వారి ద్వారా వెంకన్నకి తెలియడంతో వారి మధ్య తరచూ గొడవలు జరిగాయి. ఈ క్రమంలోనే ఆగస్టు 28న రాత్రి ఓర్సు వెంకన్న బయటకు వెళ్లిన సమయంలో కండే బిక్షం మైసమ్మతో సన్నిహితంగా ఉండడం చూసి వెంకన్న పట్టుకుందామనే సరికి బిక్షం పారిపోగా, అక్కడే ఉన్న భార్య మైసమ్మను వెంకన్న కొట్టబోతుండగా.. ముందుగా అనుకున్న విధంగా తమ బంధానికీ అడ్డు వస్తున్నాడనే నెపంతో కండే బిక్షం ప్రోత్సాహంతో బాగా మద్యం మత్తులో ఉన్న ఓర్సు వెంకన్నను, మైసమ్మ రాయిపై బలంగా నెట్టేసి, ఆపై అతని మీద కూర్చుని గొంతు నులిమి హత్య చేసి పారిపోయారు. అయితే శనివారం పోలీసులకు దొరకకుండా నల్గొండ పట్టణం నుండి పారిపోవుటకు ప్రయత్నించుచుండగా నల్గొండ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి మరియు అతని సిబ్బంది కలిసి నిందితులను పట్టుకున్నారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవ హరించి నిందితులను పట్టుకున్న నల్గొండ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, ఎస్సై సందీప్, ఎఎస్ఐ వెంకట నారాయణ, సిబ్బంది శ్రీకాంత్ షకీల్‌లను జిల్లా ఎస్పీ అభినందించారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: సీఐ

నవతెలంగాణ-నకిరేకల్

ప్రస్తుతం కురుస్తున్నటువంటి భారీ వర్షాల పట్ల నకిరేకల్ మండల ప్రజల అప్రమత్తంగా ఉండాలని స్థానిక సీఐ రాజశేఖర్ విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రోడ్లపై కరెంటు స్తంభాలు, పొలాల వద్ద మోటార్లు, స్టార్టర్ పెట్టెలు,వైర్లు వంటి వాటి విషయాలలో జాగ్రత్తగా ఉండాలన్నారు. అత్యవసర పరిస్థితులలో 100 కి కాల్ చేయాలని సూచించారు.

ఆర్డీవో కార్యాలయంలో కంట్రోల్ రూమ్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ డివిజన్ పరిధిలోని ప్రజలకు ఏమైనా అత్యవసర సహాయం అవసరం ఉన్నట్లయితే సహాయక చర్యలను చేపట్టుటకు గాను రెవెన్యూ డివిజన్ కార్యాలయం నందు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు ఆర్డీవో రవి ఒక ప్రకటనలో తెలిపారు. 24 గంటలు సేవలు అందుబాటులో ఉంటాయని, ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు కే. వెంకటేశం 90106 70408 ను సంప్రదించాలని, సాయంత్రం 6 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు యం. నాగేశ్వర్ 80745 22583 ను సంప్రదించాలని పేర్కొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాణ్యత గల విద్య

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్నత ప్రమాణాలను పాటిస్తూ అధ్యాపకులు అంకితభావంతో విద్యార్థులకు మంచి విద్యనుఅందిస్తున్నారని నల్గొండ జిల్లా డి ఐ ఈ ఓ దస్రు నాయక్, కోమటిరెడ్డి ప్రతీక్ మెమోరియల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాఖేండ్ పేర్కొన్నారు. నార్కట్‌పల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల శనివారం జరిగిన ఫ్రెషర్స్ డే కు సభాధ్యక్షులుగా కళాశాల ప్రిన్సిపాల్ ముహమ్మద్ఇ స్మాయిల్ కళాశాల నివేదికను వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులునడింపల్లి వెంకటేశ్వర్లు, వీరమల్ల వెంకటేష్, సంజీవ్, ప్రకాష్, నెమత్ సుల్తానా, సంతోషి రాణి, తేజస్విని, అస్మా యామిని, జోత్స్న, అంజిబాబు విద్యార్థులు పాల్గొన్నారు.

మున్సిపల్ నూతన కమిషనర్‌గా మున్వార్ అలీ

నవతెలంగాణ-చండూరు

చండూరు మున్సిపాలిటీ నూతన మున్సిపల్ కమిషనర్‌గా యం.డి. మున్వార్ అలీ శనివారం బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ కమిషనర్‌గా పనిచేసిన వెంకట మణికరణ్ దీర్ఘ కాలిక సెలవులో వెళ్లారు.నూతన కమిషనర్ హాలియా మున్సిపాలిటీ నుండి బదిలీ పై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో ప్రజలకు అందుబాటులో వుంటూ సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలన్నారు.

ఘనంగా బోనాలు

నవతెలంగాణ-చండూరు



రజకులకులదైవమైన శ్రీశ్రీశ్రీ మడివాల మాచిదేవుని 6వ వార్షికోత్సవం సందర్భంగా మున్సిపల్ పట్టణంలో అంగరంగ వైభవంగా బోనాలు, డప్పు చప్పుల వాయిదాలతో ధూపదీప నైవేద్యంతో, స్వామి వారికి మహిళలు భక్తిశ్రద్దలతో బోనాలు, నైవేద్యం సమర్పించారు. అనంతరం అన్నదానం కార్యక్రమంని ర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ భూత రాజు దశరథ, నాగిళ్ళ శంకర్, భూతురాజు దేవదాసు, సంగెపు మల్లేష్, భూతురాజు పాండు,భూతరాజు సూర్యం, అయిత రాజు మల్లేష్, సంగెపు వెంకన్న, కృష్ణ, శ్రీశైలం,వెంకటేశ్వర్లు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
ఆదివారం | సెప్టెంబర్ 01, 2024 | www.navatelangana.com

అవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దు: సీఐ



నవతెలంగాణ-తుంగతుర్తి

జిల్లాలో భారీ వర్షాల కారణంగా వాగులు వంకలు నదుల ప్రవాహం అధికంగా ఉందని ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని తుంగతుర్తి సర్కిల్ సిఐ శ్రీను నాయక్ తెలిపారు. శనివారం సూర్యాపేట జిల్లాలో తుఫాను కారణంగా రెడ్ అలర్ట్ జారీ చేసిన సందర్భంగా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు జలాశయాలు చెరువులు వాగుల వద్దకు సెల్ఫీల కోసం చేపల వేటకు ఎవరు వెళ్లకూడదని విజ్ఞప్తి చేశారు. ప్రజల సహాయార్థం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు వర్షాల వల్ల ఎలాంటి సహాయం కావాలన్నా 6281492368 నెంబర్ కు డయల్ చేయాలని సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉంటారని తెలిపారు.

రణపంగ శ్రవణ్‌కు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు



నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని లింగాల గ్రామానికి చెందిన రణపంగా శ్రవణ్ గత కొన్నేళ్ళుగా నిర్వహిస్తున్న సామాజిక కార్యక్రమాలను గుర్తించి భారతీయ స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఆఫ్ ఇండియా ఎన్జీవో సంస్థ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డును ప్రకటించింది. ఈ సందర్భంగా శ్రవణ్ మాట్లాడుతూ ఈ నెల 29న సరస్వతి ఆడిటోరియంలో అందుకొనున్నట్లు తెలిపారు. తన సేవలను గుర్తించి జాతీయ అవార్డుకు ఎంపిక చేసిన స్ఫూర్తి సొసైటీ సంస్థ చైర్మన్ రమేష్, కృష్ణలకు ధన్యవాదాలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో మహనీయుల బాటలో నడుస్తూ ఎన్నో స్ఫూర్తిదాయకమైన, సేవ కార్యక్రమాలు చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా శ్రవణ్ కు వివిధ పార్టీల మండల నాయకులు, గ్రామస్థులు, యువత శుభాకాంక్షలు తెలిపారు.

కబ్జా కోరల్లో.. కోదాడ చెరువులు



- 30 ఎకరాల సాగి చెరువు మాయం
- 48.38 ఎకరాల ఎర్రగుంట చెరువు సగం కబ్జా
- 300 ఎకరాలకు పైగా కోదాడ పెద్ద చెరువు కబ్జా
- కోట్లాది రూపాయల విలువగల భూమి కబ్జా

నవతెలంగాణ కోదాడరూరల్

కోదాడ పట్టణంలో భూముల రేట్లు అమాంతం పెరగడంతో చెరువులకు గండ్లు కొడుతూ చెరువులలో నీటిని తోడేస్తూ... చెరువు శిఖం భూములలో మట్టిని పోస్తూ కబ్జాకు తెరలేపారు. కోదాడ పట్టణ పరిధిలో మొత్తం మూడు చెరువులు కలవు. వాటిలో శ్రీరంగాపురం సమీపంలో సాగి చెరువు, కల్లుగడ్డ బజార్ సమీపంలో ఎర్రగుంట చెరువు, కోదాడ పెద్ద చెరువులు ఉన్నాయి.

కనుమరుగైన సాగి చెరువు

నియోజకవర్గంలో నివసిస్తున్న సగం మంది ప్రజలకు సాగి చెరువు ఉన్నట్లు తెలియని పరిస్థితి. ప్రస్తుతం ఉన్న అధికారులకు కూడా ఆ చెరువు ఎక్కడ అంటున్నారు. ఆ విధంగా చెరువు నామరూపాలు లేకుండా కబ్జా చేశారు.సాగి చెరువు 30 ఎకరాల చెరువు మాయమైంది. దీనిపై గ్రామస్తులు ఉన్నతా ధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకునే వారు కరువయ్యారు. పట్టణానికి తూర్పు వైపున శ్రీరంగాపురం గ్రామం ఉండేది. ఈ గ్రామానికి దక్షిణం వైపు 30 ఎకరాల విస్తీర్ణంలో సాగిచెరువు ఉండేది. పూర్వ కాలంలో ఈ గ్రామ రైతులు వ్యవసాయానికి ఈ చెరువు నీటినే ఉపయోగించే వారని చెబుతున్నారు. కాగా సర్వే నెంబర్లు 753,755,756, 757,758 లతో పాటు 552,553లలో సుమారు 30 ఎకరాల లో సాగిచెరువు ఉంది. సాగర్ కాల్వ రావడంతో ఈ చెరువు ప్రాధాన్యత తగ్గిపోయింది. దీంతో పాటు చెరువు కింద ఉన్న వ్యవసాయ భూములు కూడా ప్లాట్లుగా మారడంతో చెరువు అవసరం లేకుండా పోయింది. ఇదే అదునుగా చెరువు మొత్తం అక్రమార్కులు కబ్జా చేశారు. దీంతో ప్రభుత్వానికి కోట్లల్లో నష్టం వాటిల్లింది. సమీపంలో ఉన్న ఓ బడా రైతుతో పాటు పట్టణానికి చెందిన మరో ఇద్దరు ప్రభుత్వ ఉద్యో గులు ఈ చెరువు భూములపై కన్నేశారు. ఈ చెరువు ఆక్రమణకు తెరలేపి వీరు ముందు కట్టకు గండిపెట్టారు. దీంతో చెరువు నీరు నీలువ ఉండకుండా కిందికి పోయేది. ఆ తర్వాత నెమ్మదిగా చెరువు కట్ట, అలుగు, తూములను మాయం చేశారు. దీంతో చెరువు భూమి పూర్తిగా తేలిపోయింది. ఈ తంతు జరుగుతున్న సమయం లో కొందరు.. అధికారులకు ఫిర్యాదు చేశారు. దీన్ని సర్వే చేయాలని ఆదేశించారు. కానీ ఆక్రమ ణలో సదరు వ్యక్తులే కీలకంగా ఉండడంతో వి చారణ అటకెక్కింది. దీంతో విసుగుపుట్టిన గ్రామస్తులు ఆ విషయాన్ని వదిలేశారు. పట్టా భూమిగా చూపి సదరు వ్యక్తులు దర్జాగా అనుభవిస్తున్నారు. అధికారులు స్పందించి సాగి చెరువు హద్దులను నిర్ణయించి చెరువును కాపాడాలని కోరుతున్నారు.

ఎర్రగుంట చెరువు

కోదాడలోని ఎర్రకుంట చెరువు నిండిన తర్వత కోదాడ పెద్ద చెరువు లోకి నీరు వస్తాయి. ప్రస్తుతం ఆ కాలువ మొత్తం మురికి కోపంలో మారింది. దానిలో పశువుల కళేబరాలు వేస్తూ, డ్రైనేజీ నీరు రావడంతో కోదాడలో మరో మూసి లా తయారయింది. ఎర్రగుంట చెరువు సగం వరకు కబ్జా వలలో చిక్కుకుంది. పూర్వీకులు గాంధీనగర్, అంబేడ్కర్ నగర్ కాలనీవాసుల తాగునీటి అవసరాల కోసం 48.30 కుంటల విస్తీర్ణంతో ఎర్రకుంట చెరువు నిర్మించుకున్నారు. చెరువులో నీళ్లుంటేనే ఈ ప్రాంతంలో ఇళ్లల్లోని బావుల్లో, బోర్లలో నీళ్లుండేవి. కొందరు ఎక్సాల్ పట్టా పేరుతో పొలం చేసుకున్నట్లు చేసుకొని మట్టిపోసి ప్లాట్లుగా మార్చి అమ్ముకుం టున్నట్లు సమాచారం. ఇప్పటికే ఎర్రకుంట చెరువు సగానికి పైగా కబ్జాకు గురైందని స్థానికులు చెబుతున్నారు. ఎవరూ పట్టించుకోక పోవడంతో అది కాలగర్భంలో కలిసిపో యింది. ఈ క్రమంలోనే చెరువు కట్ట రోజురోజుకు మాయమవుతోంది. ఇప్ప టికైనా అధికారులు చెరువును సర్వే చేయించి కాపాడాలని గ్రామస్థులు కోరుతున్నారు..

300 ఎకరాలకు పైగా కబ్జాకు గురైన కోదాడ పెద్ద చెరువు

ఇటీవల వర్షాలు రాకపోవడంతో చెరువు దాదాపుగా ఎండిపోయినది. దీంతో చెరువులో మట్టిని పొలాలకు తోడుకోమని ప్రభుత్వం చెప్పిన సాగుతో చెరువు మట్టిని శిఖం భూములకు తరలిస్తూ కబ్జాకు తెర లేపారు.కోదాడ పెద్ద చెరువు సుమారు 360 ఎకరాల వరకు కబ్జాకు గురైంది .పట్టణంలో మంచినీటికి పెద్ద దిక్కుగా ఉన్న కోదాడ పెద్దచెరువు ఆక్రమణల చెరలో చిక్కుకుంది. పాలకులు, ప్రభుత్వాలు మారుతున్నా చెరువు ఆక్ర మణలకు మాత్రం అడ్డుకట్ట వేసేవారు కరువయ్యా రు. 720 ఎకరాల విస్తీర్ణంతో ఉండాల్సిన కోదాడ పెద్ద చెరువు నేడు 400 ఎకరాలకు తగ్గిందంటే ఏ మేరకు ఆక్రమణకు గురువుతుందో ఇట్టే అర్థమవుతోంది. ఇది ఇలా ఉంటే చెరువు శిఖం ఎఫ్ టిఎల్ నిబంధనలకు విరుద్ధంగా ఎల్డర్స్ రిక్రియేషన్ క్లబ్ నిర్మించారు. ఇక్కడ ఇండోర్ స్టేడియాన్ని కడతామని దాన్ని ఫంక్షన్హాల్గా మార్చి అద్దెకు ఇచ్చుకున్నారు. ఇలా ఇప్పటికే కోదాడ చుట్టూరా ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్లలో అనేక నిర్మాణాలు చేపట్టారు. తాజాగా చెరువుల ఆక్రమణల విషయంలో ప్రభుత్వం హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా)ను ఏర్పాటు చేసి చర్యలు మొదలు పెట్టడంతో చెరువు కబ్జాల బాగోతం తెరపైకి వచ్చింది... చెరువులను ఏ విధంగా కాపాడుతారో వేచి చూడాలి.

ఆక్రమించిన వారిపై కచ్చితంగా చర్యలు తీసుకుంటాం: ఇన్‌చార్జి తహశీల్దార్ సోమపంగు సూరయ్య



కోదాడ పట్టణ పరిధిలో మూడు చెరువులు ఉన్నది వాస్తవం. చెరువులను ఆక్రమించిన వారికి నోటీసులు ఇచ్చి కచ్చితంగా చర్యలు తీసుకుంటాం. పట్టణ ప్రజలు ఆక్రమణలకు గురవుతుంటే ఫిర్యాదులు చేయాలి. చెరువులను సర్వే చేసి వాటిని కాపాడే బాధ్యత చేపడతాం.



విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ హుజూర్ నగర్

రాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్న విశ్రాంత ఉద్యోగుల సమస్యలు మాత్రం పరిష్కారానికి నోచుకోవడం లేదని విశ్రాంత ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడు ఎంఎస్ఎన్ రాజు అధ్యక్షుడు చెన్న సోమయ్య అన్నారు శనివారం విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో రిటైర్ ఉద్యోగులు సుతారి వెంకటమ్మ లలితమ్మ పుప్పాల కృష్ణమూర్తి పొదిల పిచ్చయ్య పారుపల్లి చంద్రశేఖర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులకు అందాల్సిన బెనిఫిట్స్ అందడం లేదన్నారు ప్రస్తుతం నాలుగు డిఎ లు రావాలని ఐదు సంవత్సరాలకు ఒకసారి ఇచ్చే పి ఆర్ సి రావడం లేదన్నారు ఇళ్ల నిర్మాణానికి నిధులు ఇవ్వటం లేదన్నారు ఎయిడెడ్ పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయులకు ఇచ్చిన హెల్త్ కార్డులు ఉత్సవ విగ్రహం లాగానే ఉన్నాయని అవి పని చేయడం లేదన్నారు ప్రస్తుత ప్రభుత్వమైన ఉద్యోగుల సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరించాలన్నారు ఈ కార్యక్రమాలు ఎస్ టి ఓ అనంతు రమేష్ అంకతి అప్పయ్య ఓరుగంటి నరసయ్య ధర్మఊరి వెంకటేశ్వర్లు రేపాకుల కోటయ్య కోటయ్య ముక్క మధు జక్కుల వెంకటయ్య సుతారి శ్రీనివాస్ ఎస్.కె సైరా మేస్త్రి వల్లపు దాసు కృష్ణ పాల్గొన్నారు.

21వ జాతీయ పశుగణన కార్యక్రమం

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

జాతీయస్థాయిలో 21వ జాతీయ పరిశోధన కార్యక్రమం సెప్టెంబర్ 1 నుండి డిసెంబర్ 31 వరకు నాలుగు నెలల పాటు నిర్వహించబడుతుందని పశుసంవర్ధక శాఖ సిబ్బంది ప్రతి గ్రామంలో ఇంటికి వచ్చిన పశువులు గొర్రెలు, మేకలు, కోళ్ళు వివరాలు సేకరిస్తారనీ వారికి ప్రతి ఒక్కరూ పశు వైద్య సిబ్బందికి సహకరించాలని వారు అడిగిన వివరాలు తెలియజేయాలని మండల పశు వైద్యాధికారి వేణుగోపాలరావు ఒక ప్రకటనలో తెలిపారు. పశు గణన వలన గ్రామాలలో మండలంలో జిల్లాలో ఎంత పశు సంపద ఉన్నదో ఖచ్చితమైన వివరాలు తెలుస్తాయనీ వాటి ద్వారా మందులకు పశుసంవర్ధశాఖ సంబంధమైన పథకాలకు బడ్జెట్ కేటాయింపులు జరుగుతాయని వారు తెలిపారు.

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఎడతెరిపి లేకుండా వర్షం జోరుగా కురుస్తుంది. దీంతో రోడ్లు కాలువలు సంద్రంలా మారాయి. మండల పరిధిలోని రామలక్ష్మీపురం బైక్యాతండా వెళ్లే రహదారి పై కాలువ జోరుగా పొంగిపొర్లుతుంది. దీంతో వాహనదారులు అనేక ఇబ్బందులు పడ్డారు. కోదాడ పెద్ద చెరువు అలుగు పార్లడంతో అనంతగిరి మండలం వైపు వెళ్లే వాహనదారులు అనేక ఇబ్బందులు పడ్డారు. అధికారులు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చర్యలు తీసుకుంటున్నారు .

ఈదురు గాలులకు విద్యుత్ తీగలపై పడిన రేకు



నవతెలంగాణ-మునగాల

వర్షంతో పాటు భారీగా వీచిన ఈదురు గాలులకు శనివారం సాయంత్రం మండల కేంద్రంలో ఎస్సీ కాలనిలో సమీపంలో ఇనుప రేకులు లేచి విద్యుత్ వైర్లపై పడి వేలాడాయి. ఎస్సీ కాలనీకి సమీపంలో పాత ఇనుము వ్యాపారి రేకులు షెడ్డు ఏర్పాటు చేసుకున్నారు. బలమైన గాలులు వీచటంతో గాలి లోకి లేచిన రేకులు విద్యుత్ తీగలకు తగిలి వేలాడుతున్నాయి. ఆ సమయంలో విద్యుత్ సరఫరా లేక పోవటంతో పెద్ద ప్రమాదం తప్పిందని కాలనీ వాసులు తెలిపారు. మరి కొన్ని రేకులు ఆరుబయట ఇళ్ళ ముందువున్న గేదెలపై పడ్డాయి. తృటిలో పెను ప్రమాదం తప్పిపోయిందని కాలనీవాసులు ఊపిరి పీల్చుకున్నారు.

వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి

- సమయపాలన పాటించలి సిబ్బందిపై కఠిన చర్యలు: డీఎంహెచ్ఓ కోటాచలం



నవతెలంగాణ-నూతనకల్

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న వైద్య, ఆరోగ్య సిబ్బంది సమయపాలన పాటించకుంటే కఠిన చర్యలు తప్పవని జిల్లా వైద్య ,ఆరోగ్య శాఖ అధికారి కోటాచలం అన్నారు శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డను పరిశీలించారు ఆరోగ్య కేంద్రంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. వర్షాకాలపు సీజన్లో దోమలు విజృంచడంతో డెంగ్యూ ,మలేరియా, విష జ్వరాలు విపరీతంగా ప్రజలకు చోకుతున్నాయని అన్నారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ ఉప ఆరోగ్య కేంద్రాలలో పనిచేయాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలో ఉన్న ప్రైవేట్ హాస్పటల్ శ్రీ మాతా జనరల్ హాస్పిటల్ లో డాక్టర్ నాగుల్ మీరా, శ్రీ లిఖిత రక్త పరీక్షా కేంద్రంలో మడ్డి శ్రావణ్ కుమార్, సుమ దంత వైద్యశాలలను పరిశీలించివ్ డాక్టర్లకు అవసరం మేరకు మాత్రమే జ్వరం వచ్చిన రోగికి రోగ నిర్ధారణ పరీక్షలు చేయాలని సూచించారు మామూలు జ్వరానికే పరీక్షలు చేసి రోగులను ఖర్చులు పెట్టనివ్వొద్దని అన్నారు. ప్రజలు కూడా తాము నివసిస్తున్న గృహంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే విష జ్వరాల బారిన పడకుండా ఉంటారని తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు వారి వెంట ప్రాథమిక మండల వైద్య అధికారిని అశ్రితారెడ్డి వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

రోడ్లన్నీ జలమయం.. ప్రజలకు తప్పని తిప్పలు



నవతెలంగాణ-హుజూర్‌నగర్

అల్పపీడన ప్రభావంతో పట్నంలో శుక్రవారం ఉదయం నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి రోడ్లన్నీ జలమయం కావడంతో పట్టణ ప్రజలకు ఇబ్బందులు తప్పలేదు. లోతట్టు ప్రాంతాలైన దద్దనాల చెరువు సీతారాం నగర్ సుందరయ్య కాలనీ ముదిరాజ్ బజార్ ముత్యాలమ్మ గుడి వీధి గోవిందపురం మిర్యాలగూడ రోడ్డు ఎస్ఎస్సి కాలనీ తదితర ప్రాంతాలలో వర్షపు నీరు రోడ్లపై రావడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. ముఖ్యంగా కొన్ని ప్రాంతాలలో సరైన వర్షపు నీరు పోయేవ్యవస్థ లేక పోవడంతో నీరు రోడ్డుపైకి వస్తుంది పట్టణంలో ఊర చెరువుకు వర్షపు నీరు పోయే కాలువలు పూర్తిగా ఆక్రమణలకు గురయ్యాయి. కొంతకాలంగా వర్షపు నీరు ప్రవహించే కాలువలు ఎస్ఎస్పీ కాలువలు ఆక్రమించుకొని ఆక్రమ నిర్మాణాలు చేయడంతో డ్రైనేజీలు కాలువల పరిణామం తగ్గిపోయింది పెద్ద వర్షం వస్తే నీరు రోడ్లపైకి వచ్చే పరిస్థితి దాపురించింది మున్సిపాలిటీ పాలకవర్గంలో ఉన్న ప్రజా ప్రతినిధులు అధికారుల నిర్లక్ష్యంతోనే కాలువలు స్థలాలు ఆక్రమణలు గురయ్యాయి ఇప్పటికైనా పట్టణ నక్ష ను తీసి కాలువలపై అక్రమ నిర్మాణాలను తొలగించి వర్షపు నీరు ప్రవహించే కాలువలను వెడల్పు చేయకపోయినట్లయితే వర్షం పడిన ప్రతిసారి పట్టణ ప్రజలు ఇబ్బంది పడాల్సిందే అధికారులు కారవరాపై దృష్టి సారించి నిర్మాణాలను తొలగించాలి

ఫిర్యాదు అందగానే స్పందిస్తున్నాం: శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్

భారీ వర్షానికి రోడ్డుపైకి నీరు చేరిన ప్రాంతాలలో తమ సిబ్బందితో తిరుగుకుంటూ డ్రైనేజీ వ్యవస్థను నీరు పోయే విధంగా సరిచేస్తున్నామని ఫిర్యాదు అందగానే సిబ్బందితో వెళ్లి పనులు చేపడుతున్నామని శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ అన్నారు. వర్షంలో కూడా తడుస్తూ పని చేస్తున్న శానిటరీ ఇన్స్పెక్టర్ మరియు సిబ్బందిని ప్రజలు అభినందించారు.

గణేష్ నవరాత్రి ఉత్సవాలకు పటిష్ట బందోబస్తు

- గణేష్ మండపాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి: ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్



నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లాలో గణేష్ నవరాత్రి ఉత్సవాలకు పటిష్ఠమైన పోలీసు భద్రత ఉంటుందని ప్రశాంత వాతావరణంలో నవరాత్రులు జరుపుకోవాలని జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శాంతి, సామరస్యానికి మనం పాటుపడాలని సోదరభావంతో అందరూ కలిసి మెలిసి ఉత్సవాలను జరుపుకోవాలని కోరారు. మండపాల వద్ద డిజెలకు అనుమతి లేదన్నారు. గణేష్ మండపాలు రోడ్డు మధ్యలో ఏర్పాటు చేయవద్దని, ట్రాఫిక్ అంతరాయం కలగకుండా వాహనాలకు దారి వదలాలని ఎస్పీ సూచించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా గణేష్ మండపాల ఏర్పాటుకు, విగ్రహాల ఏర్పాటుకు ఆన్లైన్ ద్వారా అనుమతులు తీసుకోవాలని పేర్కొన్నారు.మండపాలు ఏర్పాటు చేసే స్థలం పబ్లిక్ స్థలం అయితే సంబంధిత గ్రామ పంచాయితీ, మున్సిపాలిటీ అనుమతి పత్రం తీసుకోవాలని తెలిపారు.ఉత్సవాలు ముగిసే వరకు ఉత్సవ కమిటీ సభ్యులు 24 గంటలు మండపాల వద్ద అందుబాటులో ఉండాలని భక్తులు వచ్చిపోయే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని పేర్కొన్నారు. విద్యుత్ శాఖ అనుమతి ఉండాలన్నారు. వివాదాస్పద స్థలాల్లో గణేష్ మండపాలు ఏర్పాటు చేయొద్దని ఇతరులను రెచ్చగొట్టే విధంగా, వివాదాస్పదంగా మండపాల వద్ద ప్రసంగాలు చేయవద్దని వివరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన అనుమతి అర్జీదారులు, ఉత్సవకమిటీ సభ్యులే బాధ్యత వహించాలని పేర్కొన్నారు.

సేద్యం చేసుకుంటున్న ప్రభుత్వ భూములకు పట్టాలివ్వాలి

నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని వివిధ గ్రామాలలో ప్రభుత్వ భూములను సేద్యం చేసుకుంటున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మాలోతు బాలునాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ గత అరుదశాబ్దాలుగా వందలాదిమంది పేదలు ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్నా పట్టాలు లేకపోవడంతో ప్రభుత్వం నుండి అందించే రైతుబంధు, ప్రమాద బీమా, బ్యాంకు రుణాలు పొందలేకపోయారని ఆవేదన వెలిబుచ్చారు.ఇప్పటికైనా పేదలు సాగులో ఉండి సేద్యం చేసుకుంటున్నా ప్రతి ఒక్కరికీ భూమికి పట్టాలు ఇవ్వాలని కోరారు.

5న వికలాంగుల నియోజకవర్గ మహాసభలు



నవతెలంగాణ-పెన్‌పహాడ్

సెప్టెంబర్ 5న జిల్లా కేంద్రంలోని పాత వ్యవసాయ మార్కెట్‌లో జరుగు వికలాంగుల నియోజకవర్గ మహాసభలను జయప్రదం చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర నాయకులు మామిడి పరంధాములు అన్నారు. మండల కేంద్రంలో మహాసభల కరపత్రాన్ని శనివారం ఆ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు చినపంగ నరసయ్యతో కలిసి ఆవిష్కరించి మాట్లాడుతూ వికలాంగులు సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న రూ.6 వేల పెన్షన్ సాధన కోసం ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని అన్నారు. 2010లో ఏర్పడిన వికలాంగుల హక్కుల జాతీయ వేదిక(ఎన్పిఆర్డి) అనతి కాలంలోనే దేశవ్యాప్తంగా విస్తరించి, వికలాంగులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై స్పందిస్తున్న సంఘమని అన్నారు. ఈ మహాసభలకు 200 మంది ప్రతినిధులు హాజరవుతారని, మండలంలో ఉన్న వికలాంగులందరూ ఈ మహాసభలలో పాల్గొని మండల కమిటీని ఎన్నుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రణపంగ కృష్ణ, నెమ్మది లక్ష్మి, లక్కపాక ముత్తయ్య, చందా లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

'వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి'

నవతెలంగాణ-మునగాల

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో మండలంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. మండలంలో శనివారం ఉదయం నుంచి సాయంత్రం 3గంటల వర కే 29.5 మి.మి వర్షం పాతం నమోదైనట్లు రెవిన్యూ అధికారులు తెలిపారు. శుక్రవారం రాత్రి నుంచి శనివారం సాయంత్రం వరకు వర్షం కురవటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చెర్వులు కుంటల్లోకి నీరు చేరింది. గురప్ప వాగు నిండి అలుగు పోస్తుం ది.పల్లపు ప్రాంతాలు జలమయం అయ్యాయి.ఈ వర్షంతో భూగర్భ జలాలు మెరుగు పడే అవకాశం ఉందని రైతులు పెర్కొంటున్నా రు.నాన్ ఆయకట్టు రైతులకు ఈ వర్షం ఊపిరి పోసి నట్టయింది. నీటి ఎద్దడి ఉన్న పొలాలకు ఈ వ ర్షం ఎంతగానో మేలు చేసే అవకా శం వుంది.పత్తి చేలు కూడా మంచి పదునవుతున్నాయి.ఇది ఇలా వుండగా రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు.చెరువులు కల్వ ర్టు (బ్రిడ్జి) ల వద్ద అప్రమత్తంగా ఉండాలని లోతట్టు ప్రాంత ప్రజలు పురాతనమైన శిధిలమైన భవనా లలో నివసించే వారు అప్రమత్తం గా వుండాలన్నారు. సురక్షితమైన ప్రాంతాలకు వెళ్లాలని సూచించా రు.ఎక్కడైనా ఏమైనా అనుకొని ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉం టే వెంటనే 100 నెంబర్ కు ఫోన్ చేసి స్థానిక పోలీస్ మరియు రెవె న్యూ ,విద్యుత్ అధికారులకు మ రియు మండల పాలన అధికారు లకు కార్యదర్శులకు గ్రామపంచా యతీ సిబ్బందికి సమాచారం ఇ వ్వాలని కోరారు.

రేపు చలో కలెక్టరేట్

నవ తెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రించాలని ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 2న చలో కలెక్టరేట్ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో సిపిఐ జిల్లా ఆఫీస్ కామ్రేడ్ ధర్మ బిక్షం భవనంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఈ ధర్నా కార్యక్రమానికి జిల్లావ్యాప్తంగా పార్టీ కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు, యువజన, విద్యార్థి సంఘాల నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి బోర వెంకటేశ్వర్లు, పట్టణ కార్యవర్గ సభ్యులు బొమ్మగాని శ్రీనివాస్, చామల అశోక్ కుమార్, దీకొండ శ్రీనివాస్, రేగటి లింగయ్య పెంద్ర కృష్ణ, ఎల్‌ఐసి వెంకటరెడ్డి, గాలి కృష్ణ, కొత్వాల్ సురేందర్, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట జిల్లాకు రెడ్ అలర్ట్ జారీ

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల సహాయార్థం కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలిగిన సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 6281492368 వర్షాల వల్ల ఎలాంటి సహాయం కావాలన్నా ఈ నెంబరుకు ఫోన్ చేయాలని,24 గంటలపాటు సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు.

ప్రమోషన్‌తో బాధ్యతలుగా కూడా పెరుగుతాయి: ఎస్పీ

నవ తెలంగాణ-సూర్యాపేట

ఉద్యోగోన్నతితో బాధ్యతలు కూడా పెరుగుతాయని అందుకు అనుగుణంగా విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. జిల్లా స్పెషల్ బ్రాంచ్, డి.సి.ఆర్.బి లో పని చేస్తున్న మహిళా హెడ్ కానిస్టేబుల్స్ అరుణ దేవి, కవిత, జ్యోతి, పోలీస్ కంట్రోల్‌రూంలో పని చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ గోపాల్‌లు ఏఎస్సైలుగా ప్రమోషన్ పొందిన సందర్భంగా శనివారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎస్పీ వారిని అభినందించి మాట్లాడారు. క్రమశిక్షణతో మెలగాలని, తోటి సిబ్బందిని గౌరవిస్తూ సమన్వయంతో ముందుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పిలు నాగేశ్వరరావు, జనార్దన్ రెడ్డి, అడ్మినిస్ట్రేషన్ అధికారి మంజు భార్గవి, పోలీస్ సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్ పాల్గొన్నారు.



సుదీర్ఘకాలం సేవలు అభినందనీయం..

పోలీసు డిపార్ట్మెంట్‌లో సుదీర్ఘకాలం సేవలు అందించడం గొప్పవిషయమని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. మద్దిరాలలో హెడ్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్న నాగయ్య ఉద్యోగవిరమణ పొందిన సందర్భంగా శనివారం స్థానిక జిల్లా పోలీస్ కార్యలయంలో దంపతులను వారి కుటుంబ సభ్యుల, స్నేహితుల సమక్షంలో ఎస్పి సన్మానించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ లు నాగేశ్వరరావు, జనార్దన్ రెడ్డి,ఏవో మంజు భార్గవి, పోలీసు సంక్షేమ సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్, సిబ్బంది, కుటుంభం సభ్యులు పాల్గొన్నారు.

రైతన్న ఎదురుచూపుకు కరుణించిన వరుణుడు

నవతెలంగాణ-తిరుమలగిరి

మండల వ్యాప్తంగా శుక్రవారం సాయంత్రం మొదలుకొని శనివారం మొత్తం ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షంతో అతలాకుతలమైన జనజీవనం. అదేవిధంగా గత కొద్ది నెలలుగా వర్షం రాక కోసం ఎదురుచూస్తున్న రైతుల కళ్ళల్లో ఆనందం..మరోపక్క నిట్టూర్పు. ఎండుతున్న వరి పంటకు నీరు సహాయం అవసరం వున్నా.మరి కొన్నిచోట్ల ఈ వర్షం నష్టమే అని రైతులు అంటున్నారు .ముందుగా పెట్టిన వరి చేన్లు కోతకు వస్తుండగా.,పత్తి పంట చేన్లకు మాత్రం ఊరట ఇచ్చిన పూత కొచ్చిన పంట నేల రాలుతుందని భయం ఆందోళన నెలకొంది. రైతులు ఆందోళన చెందాలా లేక ఆనందం వ్యక్తం చేయాలా అంటూ రైతు అయోమయంలో పడిపోతున్నారు. ఏది ఏమైనా ఈ భారీ వాన కొంతమేరకు ఊరటే.మున్సిపాలిటీ కేంద్రంలో మురికి కాలువల వెంట చెత్తాచెదారం తొలగించి వరద నీరు సాఫీగా పోవడానికి పారిశుద్ధ్య కార్మికులు దోహదపడాలని పలువురు కోరుకుంటున్నారు.సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా చర్యలు చేపట్టాలని,నీటి నిల్వలు లేకుండా చూడాలని దోమలతో డెంగ్యూ జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తు ఎరగాలన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మూడు రోజుల నుండి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆలేరు పురపాలక సంఘం చైర్మెన్ వస్పరి శంకరయ్య శనివారం తెలిపారు.పురాతన ఇండ్లు ఉన్నట్టయితే అందులో నివసించకుండా సురక్షితప్రాంతాలలో ఉండాలని,పాతగోడల దగ్గర నిలబడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. పట్టణంలోని లోతట్టు ప్రాంతాల వారు 10, 11, 12 వార్డులతో పాటు సిల్క్ నగర్, మార్కండేయ నగర్, కాటమయ్యనగర్ ప్రాంతాల ప్రజలు జాగ్రత్త పాటించాలని పేర్కొన్నారు.వర్షం కురుస్తున్నప్పుడు ఇనుపస్తంభాలు ఉన్నట్లయితే వాటి సమీపంలోకి పోకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు.పిల్లలు స్తంభాల వద్దకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్త పడాలని చెప్పారు.వాహనదారులు నీళ్లు ఉన్నచోట అతి జాగ్రత్తగా పోవాలని కోరారు. వర్షపు నీరు పోవడానికి మ్యానువల్ కవర్స్ తీసి ఉంచడం జరుగుతుందని, అనుకోకుండా ఏదైనా అత్యవసరం అనిపిస్తే కింది సెల్‌ఫోన్లకు సమాచారం ఇవ్వాలని కోరారు.మున్సిపల్ అధికారుల,సిబ్బందితో పాటు, తహసీల్దార్, పోలీస్ శాఖ, తగు చర్యల నిమిత్తం అందుబాటులో ఉంటారని, 9394045590 , 984929277 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

అంగన్వాడీ కేంద్రాలలో నాణ్యమైన భోజనం అందించాలి

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

అంగన్వాడీ కేంద్రాల ద్వారా నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి అన్నారు.శనివారం భువనగిరి పట్టణంలోని హనుమాన్‌వాడ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన సెక్టార్ సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్యామ్ మ్యామ్ పిల్లలకు సూపర్వైజర్ ఫీడింగ్ ఇవ్వాలని కోరారు.ఫుడ్ సెక్యూరిటీ గురించి, అంగన్వాడీకేంద్రాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ప్రీస్కూల్ కార్యక్రమాలు సిలబస్ ప్రకాంం జరగాలన్నారు.అంగన్‌వాడీకేంద్రాలు శుభ్రంగా ఉంచుకోవాలి తెలిపారు.ఈ సమావేశంలో అర్బన్-1 సెక్టార్ సూపర్వైజర్లు,అంగన్‌వాడీలు పాల్గొన్నారు.



యాదాద్రికి టీటీడీ తరహాబోర్డు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

టీటీడీ తరహాలో యదగిరిగుట్టలో టెంపుల్ బోర్డు ఏర్పాటు చేస్తున్నందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆలేరు ఎమ్మెల్యే తెలంగాణ బీర్ల ఐలయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.శనివారం యదగిరిగుట్టలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.టీటీడీ తరహాలో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమన్నారు.టీటీడీ అనుసరించిన తరహాలోనే యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ద్వారా స్వయం ప్రతిపత్తి,విధివిధానాలు ఉండేలా అవసరమైతే చట్ట సవరణ చేయడం ద్వారా యాదగిరిగుట్ట ఆలయం అభివృద్ధి జరుగుతుందని సంతోషం వ్యక్తం చేశారు.యాదగిరిగుట్ట అభివృద్ధి కోసం సీఎంరేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా సమీక్షా సమావేశం నిర్వహించి ఆలయ అభివృద్ధికి కృషి చేయడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు.ఆలయ రాజగోపురానికి బంగారు తాపడం పనులను ప్రారంభించాలని అధికారులకు ఆదేశాలిచ్చారన్నారు. గత ప్రభుత్వంలో యాదాద్రి ఆలయ అభివృద్ధి పనులు చాలా వరకు అర్ధవంతరంగా నిలిచిపోయాయని, ఆ నిలిచిన పనులను పూర్తి చేయాలని,ఇప్పటి వరకు జరిగిన పనులపై నివేదికను అందించాలని ఆదేశించడం శుభ పరిణామం అన్నారు. ఈ సందర్భంగా టూరిజం చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,ఎండోమెంట్ మినిస్టర్ కొండా సురేఖలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆలేరు నియోజకవర్గం ప్రజల తరఫున బీర్ల ప్రత్యేకకృతజ్ఞతలు తెలిపారు.టూరిజంలో భాగంగా యాదగిరిగుట్టలో అన్ని సౌకర్యాలు,అహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయడానికి టూరిజం చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి కృషి చేస్తున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత యాదగిరిగుట్టలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎండోమెంట్ మినిస్టర్ కొండా సురేఖ నాయకత్వంలో ఇప్పటికీ పూర్వ వైభవం కోసం అనేక అభివృద్ధి పనులను ప్రారంభించబడటం. సంతోషదాయకమన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు గుండ్లపల్లి భరత్ ,ఎరుకల హేమెందర్‌గౌడ్, ముఖ్యర్ల మల్లేశ్ యాదవ్,ఎమాల హెలేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



హామీలు తప్ప.. నిధులు లేవు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శిఎండి జహంగీర్

నవతెలంగాణ-భువనగిరి అర్బన్



రాష్ట్ర ప్రభుత్వం నిన్న భువనగిరి జిల్లాకేంద్రంలో చిన్న నీటి వనరులపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో హామీలు తప్ప నిధుల ఊసే లేదని ఆర్భాటపు హామీలు చేయడంలో కాంగ్రెస్ మొదటిస్థానంలో ఉందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ శుక్రవారం అన్నారు. జిల్లాలో చిన్న నీటి వనరులపై గత ప్రభుత్వాల మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా హామీలకే పరిమితం అయ్యిందని నిధుల విడుదల ఊసే లేదని, బునాదిగాని పిలాయిపల్లి, ధర్మారెడ్డిపల్లి కాల్వల విషయాన్ని మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి ఊరడింపుగా ప్రస్తావించిన నిధులు మాత్రం ప్రకటించలేదన్నారు.నిధులు విడుదల చేయకుండా సమీక్ష సమావేశాలతో ఒరిగేదేమీ లేదన్నారు.ఇది ఆర్భాటపు ప్రచారానికే తప్ప దేనికి ఉపయోగపడదన్నారు.2016-17 సంవత్సరంలో ప్రారంభించిన బునాదిగాని కాలువ 98 కిలోమీటర్లు విస్తీర్ణం ఉంటే 34 కిలోమీటర్ల పని మాత్రమే జరిగిందన్నారు.కాలువ పూర్తి కావడానికి రూ.260 కోట్ల అంచనాకు కేవలం రూ.33 కోట్లు మాత్రమే మంజూరయ్యాయని తెలిపారు.గత తెలుగుదేశం, కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ఈ కాలువలను నిర్లక్ష్యం చేసినవి ధర్మారెడ్డిపల్లి, పిల్లాయిపల్లి కాలువల పనులు ఇంకా అసంపూర్తిగానే ఉన్నాయన్నారు.అందుకే చిత్తశుద్ధి లేని మాటలు మాని నిధుల విడుదలపై దృష్టి సారించాలని కోరారు.ఈ అంశాలపై సీపీఐ(ఎం) ప్రజల్లోకి వెళ్లి ప్రజాపోరాటాలు నిర్వహిస్తామని ఇందులో భాగంగానే సెప్టెంబర్ 8,9 తేదీలలో అడ్డగూడూరు నుండి కలెక్టరేట్ వరకు గ్రామ గ్రామాన మోటార్‌సైకిల్ యాత్ర నిర్వహించి 9న కలెక్టరేట్ ముందు మహాధర్నా నిర్వహిస్తామని తెలిపారు.

నవరాత్రి ఉత్సవాలను దిగ్విజయంగా నిర్వహించాలి

- గణేష్ ఉత్సవ ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్



గణేష్ నవరాత్రి ఉత్సవ ఏర్పాట్లను దిగ్విజయంగా నిర్వహించాలని కలెక్టర్ హనుమంత్ కే.జెండగే అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో గణేష్ నవరాత్రి ఉత్సవ ఏర్పాట్లను ఆయన డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేశ్‌చంద్ర, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే.గంగాధర్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్‌షాలోమ్, చౌటుప్పల్ రెవెన్యూ డివిజనల్ అధికారి శేఖర్‌రెడ్డిలతో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని, భక్తులకు, ప్రజానీకానికి ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఏర్పాట్లు చేయాలని కోరారు.వినాయకుల నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని, నిమజ్జనానికి అవసరమైన రూట్ మ్యాపులు సిద్ధం చేసుకోవాలని, అవసరమైన రూట్లలో రోడ్ల మరమ్మతుపనులు పూర్తి చేయాలని తెలిపారు.వినాయక చవితి నిమజ్జనానికి చెరువుల వద్ద వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి ఫస్ట్ ఎయిడ్ కిట్లను మెడికల్ ఆఫీసర్, సిబ్బందితో బృందాలను ఏర్పాటు చేసి అందుబాటులో ఉంచాలన్నారు.వినాయక నిమజ్జనస్థలాల వద్ద భారీక్రేన్లను ఏర్పాటు చేయాలన్నారు.నిమజ్జనం సాయంత్రం వేళ జరుగుతున్నందున నిరంతరాయంగా విద్యుత్‌సరఫరా ఉండేలా విద్యుత్‌శాఖ అధికారులు ఇప్పటినుంచే అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.వినాయక నిమజ్జన సమయంలో విద్యుత్‌తీగల సమస్య ఉత్పన్నం కాకుండా ముందస్తు చర్యలు తీసుకొని అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్‌శాఖ అధికారులు నిరంతరం విద్యుత్ సరఫరా చేస్తూ ప్రతి చెరువు దగ్గర విద్యుత్ సిబ్బందిని అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.విద్యుత్ శాఖ అధికారుల సహకారంతో మండపాలకు విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలన్నారు.గణేష్ నవరాత్రులు మొదలుకొని నిమజ్జనం పూర్తయ్యే వరకు అగ్నిమాపక శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. మండపాలలో అనుకోకుండా అగ్ని ప్రమాదాలు జరిగితే ఎలాంటి నివారణ చర్యలు తీసుకోవాలి అనే వాటి మీద అవగాహన కలిగి ఉండాలన్నారు.డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేశ్‌చంద్ర మాట్లాడుతూ ప్రతి గణేష్ మండపం వద్ద అవసరమైన బందోబస్తు ఏర్పాటు, గణేష్ నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, విగ్రహాలకు తగ్గట్లుగా వాహనాలను ఏర్పాటు చేసుకోవాలని, నిమజ్జనానికి వినియోగించే వాహనాలకు కండిషన్‌లో ఉన్న వాహనాలను ఉపయోగించాలన్నారు. గణేష్ నిమజ్జనానికి తరలించే వాహన డ్రైవర్లు నైపుణ్యం కలిగి ఉండాలన్నారు.శాంతిభద్రతలు పరిరక్షించేవిధంగా జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో శాంతిసంఘం సభ్యులు, ఉత్సవ కమిటీలసభ్యులు, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు,తహసీల్దార్లు పాల్గొన్నారు.

డల్లాస్ టెక్సాస్ గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌గా ప్రభాకర్

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు పట్టణానికి చెందిన గాండ్ల ప్రభాకర్, అమెరికాలోని డల్లాస్, టెక్సాస్‌లోని గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ (జీఎంఎ) వైస్ ప్రెసిడెంట్‌గా, అందం సభ్యుల సమక్షంలో శనివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘ, సబండావర్గాల ప్రజల అభ్యున్నతి కృషి చేస్తానన్నారు.ఎన్నిక తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కొండ దేవయ్య ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. అనంతరం సంఘ సభ్యులు కొండ దేవయ్యను, వైస్‌ప్రెసిడెంట్ ప్రభాకర్‌లని, శాలువాపూల బోకే అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సంఘ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ట్రిబుల్ ఆర్ రోడ్డు బాధితులకు మార్కెట్ రేటుకనుగుణంగా పరిహారం చెల్లించాలి

- మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో వెళున్న ట్రిబుల్ ఆర్ రోడ్డు బాధితులకు మార్కెట్ ధరకనుగుణంగా పరిహారం చెల్లించాలని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు కోరారు.శనివారం పట్టణకేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన పాలకవర్గ సమావేశంలో తీర్మానించినట్టు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణానికి సంబంధించి ట్రిబుల్‌ఆర్ భూ సేకరణ జరగడం వల్ల అతి ఖరీదైన భూములు, ప్లాట్లు కోల్పోయే ప్రమాదముందన్నారు.ప్రభుత్వం ఇచ్చే పరిహారం ఎంత మాత్రం సరిపోదన్నారు. ఈ రోడ్డుతో పట్టణం రెండుగా విడిపోయే ప్రమాదముందని సమావేశంలో ఆవేదన వ్యక్తంచేశారు. ట్రిబుల్‌ఆర్ రోడ్డు నిర్మాణంలో మిగతా ప్రాంతానికి భిన్నంగా 40 కిలోమీటర్ల ప్రాతిపదికగా కాకుండా 20 కిలోమీటర్ల వద్దే నిర్ణయించినట్టు తెలుస్తుందన్నారు.దీనిని సరిచేసేలా చూడాలని కోరారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ద్వారా ప్రభుత్వానికి నివేదించాలని సమావేశంలో కోరినట్టు పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.వెంకటేశ్వర్‌నాయక్,వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలం, సీపీఐ(ఎం) మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్, కౌన్సిలర్లు కోరగోని లింగస్వామి, బండమీది మల్లేశ్, ఆలె నాగరాజు, కాసర్ల మంజుల, కొయ్యడ సైదులుగౌడ్, బొడిగె అరుణ, పోలోజు శ్రీధర్‌బాబు, తాడూరి శిరీష, సందగల్ల విజయ, ఉబ్బు వరమ్మ, కామిశెట్టి శైలజ, ఎమ్‌డి.బాబాషరీఫ్ పాల్గొన్నారు.

పేదింటి ఆడపడుచుకు డాక్టరేట్

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి



భూదాన్ పోచంపల్లి మండలం పిలాయిపల్లి గ్రామానికి చెందిన కొంతం కిశోర్(ఎండి) భార్య బొడిగె మౌనిక తన భర్త, అత్తామామలు కొంతం లక్ష్మమ్మ, యాదయ్యల సహకారంతో డిపార్ట్మెంట్ ఆఫ్ ఫార్మసీ టికల్. సైన్స్ మైగ్రేన్ జెజెటీయూ రాజస్థాన్ యూనివర్సిటీలో పీహెచ్‌డీసీ చేసి డాక్టర్ పట్టా పొందారు. స్పాన్ లాస్టిక్ డెలివరీ నోస్ టు బ్రెయిన్ నూతన విధానాన్ని ప్రత్యేక డ్రెస్ డెలివరీ సిస్టంను కనుక్కొని పాతకాలపు వైద్యవిధానానికి స్వస్తి పలుకుతూ కొత్త తరం విధానంపై పరిశోధన పూర్తిచేసి డాక్టరేట్ పట్టా పొందారు. భర్త, అత్తామామల ప్రోత్సాహంతో .ఆదర్శంగా తీసుకొని ఉన్నత చదువులు చదివి డాక్టరేట్ తీసుకోవడం అభినందనీయమన్నారు.విద్యాభ్యాసం అబ్దుల్లాపూర్‌మెట్ సాయినికేతన్ పదవ తరగతి పూర్తి చేసి ఇంటర్మీడియట్ శ్రీ చైతన్యకాలేజీలో బీ ఫార్మసీ విజ్ఞానకళాశాలలో ఎంఫార్మసీ అనురాగ్ యూనివర్సిటీలో పూర్తిచేసి డాక్టరేట్ అందుకోవడంతో భర్త కిశోర్ ప్రోత్సాహం సహకారంతో ఉన్నత చదువులు చదివి పిలాయిపల్లిలో మొట్టమొదటగా డాక్టరేట్ అందుకున్నారు.ఆ సందర్భంగా మౌనిక భర్త, అత్తామామలు, బంధువులు, గ్రామస్తులు అభినందించడంతో పాటు శుభాకాంక్షలు తెలిపారు.

అంగన్‌వాడీలపై రాజకీయ వేధింపులు మానుకోవాలి

- సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



అంగన్వాడీలపై రాజకీయ వేధింపులు మానుకోవాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సిరెడ్డి అన్నారు.శనివారం ఏ.సావిత్రి అధ్యక్షతన నిర్వహించిన అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు.గ్రామాలలో అంగన్వాడీ కేంద్రాలపై రాజకీయ నాయకులు వేధింపులకు పాల్పడడం సరికాదన్నారు. నిత్యం అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్న అంగన్వాడీసమస్యలను పరిష్కరించడంలో అధికారులు,ప్రభుత్వం విఫలం చెందారన్నారు.ఎన్నికల ముందు వాగ్దానాలు ఇవ్వడం తర్వాత మర్చిపోవడం ప్రభుత్వాలకు పరిపాటిగా మారిందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న నూతన విద్యా విధానం వల్ల పేద విద్యార్థులు నష్టపోతారన్నారు.ఇంతకాలం పని చేసిన ఆయాలు,టీచర్లను 60 ఏండ్లు నిండిన వారిని ఉత్తచేతులతో ఇంటికి పంపే కార్యక్రమానికి ప్రభుత్వాలు కోరుకుంటున్నట్టు తెలిపారు.ఖాళీ అయిన చోట వెంటనే ఆయాలను భర్తీ చేయాలన్నారు.పెండింగ్‌లో ఉన్న హౌస్ రెంట్,గ్యాస్ బిల్లలు,డీఏ,టీఏ అలవెన్స్‌ను విడుదల చేయాలని కోరారు.ఈ సమావేశంలో జాకెర శైలజ,విజయ,సునీతశైలజ దేవిక,తదితరులు పాల్గొన్నారు.

చందుపట్ల రైతుకు ఉత్తమ రైతు పురస్కార అవార్డు

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్



భువనగిరి మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన మందాడి సిద్ధారెడ్డికి పీజేటీఎస్ ఏయూ ఉత్తమ అభ్యుదయ రైతు పురస్కారం అవార్డుకు ఎంపికైనట్టు ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త బి.అనిల్‌కుమార్ తెలిపారు.వరి, పత్తిలో అధిక సాంద్రత పద్ధతి, కూరగాయ పంటల్లో ఉత్తమ యాజమాన్య పద్ధతులను పాటిస్తూ, అధిక దిగుబడులను పొందుతూ ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.విత్తనాలు, పురుగు మందుల కొరత గ్రామంలో ఉండకూడదని ఎఫ్‌పీఓ సహాయంతో చందుపట్ల గ్రామంలో ఇన్‌పుట్ స్టాల్‌ను ఏర్పాటు చేశారు. గ్రామాల్లో ఉత్పత్తి అయిన కూరగాయలు మంచి ధరకు విక్రయించే విధంగా భువనగిరి రైతు ఉద్యానవన రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ ద్వారా "మొబైల్ రైతు బజార్"ను ఏర్పాటు చేయడంలో ఆయన కృషి చేయడంతో వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా విడుదల అయిన మినికిట్ (చిరుసంచుల) రకాలను, నూతన సాంకేతికపద్ధతులను పాటించడంలో ఎప్పుడు ముందుండి, తన ద్వారా ఇతర రైతులకు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని చేరవేసే వారధిగా పనిచేయడం, పీజేటీఎస్‌ఏయూ నిర్వహించే ప్రతి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ ఇతర రైతులను ప్రోత్సహిస్తూ రైతులను సరైనమార్గంలో నడిపిస్తూ, నకిలీ విత్తనం, సూచించిన మోతాదును మించి రసాయనాలను వాడటాన్ని తగ్గించటంలో తన వంతు కృషి చేశారు. ఆరుతడి పంటల సాగులో మనిషితో నడిపే ప్లాంటర్ సహాయంతో విత్తటం, వరిలో ఆరుతడి సాగు విధానం, పత్తిలో అధిక సాంద్రత విధానం పీజేటీఎస్ఏయూ నూతనవంగడాల సాగు, టమాటో సాగులో మల్చింగ్, స్టేకింగ్ పద్ధతులు వంటి అంశాలలో నైపుణ్యం కలిగిన రైతు. ప్రతి ఏటా వ్యవసాయ కళాశాల వారి ఆర్ఏడబ్ల్యూఈపీ విద్యార్థినులను తమ గ్రామాల్లోకి ఆహ్వానిస్తూ వారికి గ్రామీణ కృషి అనుభవాలను అందిస్తూ సరైన దిశానిర్దేశం చేయడంతో మందాడి సిద్ధారెడ్డిని పీజేటీఎస్ఏయూ ఉత్తమ అభ్యుదయ రైతు పురస్కారానికి ఎంపిక చేశారు.

యాదగిరిశుని సన్నిధిలో బీసీ కమిషన్ చైర్మెన్

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



బీసీ కమిషన్ తెలంగాణ చైర్మెన్ వకుళాభరణం కృష్ణమోహన్ శనివారం కుటుంబ సమేతంగా శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు.గుట్ట కార్య నిర్వహణధికారి భాస్కరరావు వారికి దర్శనం ఏర్పాట్లు గావించారు. దర్శనానంతరం శ్రీ స్వామి వారి ప్రసాదం అందజేశారు.

అభినవ యూత్ అసోసియేషన్ నూతన కార్యవర్గ అధ్యక్షులుగా జోగురవీందర్

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

అభినవ్ యూత్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు జోగు రవీందర్ ఉపాధ్యక్షులు సుంకి సాయికుమార్,ప్రధానకార్యదర్శి వేముల నరేష్,కోశాధికారి వల్లాల బాలరాజు, సహాయ కార్యదర్శిగా మహేశ్వరం ప్రసాద్, సహాయ కోశాధికారిగా కొయ్యడా లింగస్వామి, క్రీడల కార్యదర్శిగా పద్మ ఋషి,బాలకృష్ణ సంస్కృత కార్యదర్శి గుండు శ్రీధర్ బాలకృష్ణ కమిటీ సభ్యులు గణేష్ కుమార్ నరసింహ పవన్ కుమార్ రమేష్ శేఖర్ లక్ష్మీనారాయణ చంద్రశేఖర్ బాలాజీ నూతన అధ్యక్షులు మాట్లాడుతు మేము యువజన సంఘము ఏర్పాటు చేసిన నుంచి సమానత్వమే మా బలం - సమాజ మార్పే మా ధ్యేయంగా ముందుకెళ్తున్నామన్నారు.ఇప్పటివరకు సుమారు రూ.6 లక్షల విరాళాలు సేకరించి15 నిరుపేద బాధితకుటుంబాలకు అందించారు. భవిష్యత్‌లో కూడా ఇలాగే మరిన్ని మంచి కార్యక్రమాలతో ముందుకెళ్తున్నామన్నారు.మా యూత్ అభివృద్ధికి, కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందిస్తున్న అందరికి ప్రత్యేకకృతజ్ఞతలు తెలియజేశారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన రాంరెడ్డి దామోదర్‌రెడ్డి

నవతెలంగాణ-అడ్డగూడూరు



కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షులు కడారి రమేష్ తండ్రి కడారి పెద్దమల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.శనివారం వారి స్వగ్రామం మంగమ్మగూడెంలో జరిగిన దశదినకర్మ కార్యక్రమానికి మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి హాజరయ్యారు. మృతుడి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పాశం సత్యనారాయణ, మాజీ సర్పంచ్ నారగోని అంజయ్య గౌడ్, సీనియర్ నాయకులు వల్లంబట్ల రవీందర్‌రావు, బొమ్మగాని లక్ష్మయ్య, బండి నరసింహస్వామి, గూడెపు నాగరాజు, మారిశెట్టి మల్లేష్, కన్నెబోయిన లింగస్వామి, వీరయ్య, కుటుంబసభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్ర యాదగిరిగుట్టను తయారు చేయాలి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

పరిశుభ్ర యాదగిరి గుట్ట ను తయారు చేయెందుకు మున్సిపల్ పాలక వర్గం కృషి చేస్తుందని మున్సిపల్ చైర్మెన్ ఎరుకల సుధా హేమేందర్ తెలిపారు. యాదగిరిగుట్ట పట్టణ మున్సిపల్ ఆఫీస్‌లో వర్షాకాలం ప్రారంభమైన వేల అన్ని విభాగాల పారిశుధ్య నిర్వహణ, త్రాగునీరు, వీధి దీపాల, ఇన్‌చార్జి వార్డు ఆఫీసర్లతో శనివారం మీటింగ్ యాదాద్రి మున్సిపల్ చైర్‌పర్సన్ మున్సిపల్ కమిషనర్లు సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లడుతూ చిన్నపిల్లలు వృద్ధులు మహిళలకు ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు, డయేరియా మొదలగు వ్యాధులు తొందరగా సోకుతాయన్నారు. తనతో పాటు కమిషనర్ అజయ్‌కుమార్‌రెడ్డి శానిటేషన్‌ను ఇన్‌చార్జి కిరణ్‌బాబు వాటర్ ఇన్‌చార్జి అంబేద్కర్ ఎలక్ట్రికల్ వాళ్లకు ప్రతి ఒక్క వార్డ్ ఆఫీసర్‌కు ఈ వర్షాకాలం సందర్భంగా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సీజనల్‌వ్యాధులు రాకుండా పారిశుధ్యాన్ని చక్కగా నిర్వహిం ంచాలని, తాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. వర్షాకాలంలో కరెంట్ అంతరాయాలు ఉంటాయి కాబట్టి లైటింగ్ సక్రమంగా నిర్వహిం ంచాలని కోరారు.



చనిపోయిన జీపీ కార్మికుల కుటుంబాన్ని ఆదుకోవాలి

- యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ల గణపతిరెడ్డి

నవతెలంగాణ-వలిగొండ



వలిగొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో సుమారు 35 ఏండ్లుగా పనిచేస్తున్న గ్రామపంచాయతీ వాటర్‌మెన్ పల్లెర్ల మారయ్య శనివారం ఉదయం రెండు గంటలకు గుండెపోటుతో మృతి చెందాడు.ప్రభుత్వం వెంటనే ఈ కుటుంబాన్ని ఆదుకొని ఇన్సూరెన్స్ రూ.5 లక్షలు మంజూరు చేయాలని ,వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని గ్రామపంచాయతీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ల గణపతిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుతం తాజా మాజీ సర్పంచ్ అదే విధంగా స్థానిక ఎమ్మెల్యే కూడా ఈ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా కార్మికులందరికీ రూ.21 వేలివ్వాలని కోరారు.ప్రతి కార్మికునికి ఈఎస్ఐ,పీఎఫ్, ఇన్సూరెన్స్ మంజూరు చేయాలని కోరారు.చనిపోయిన కార్మికులకు అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.30 వేలు అదే రోజు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి ఉద్యోగస్తునికి పిఆర్సి వచ్చింది. రెండవ పీఆర్సీ కూడా రావడానికి అవకాశం ఉందన్నారు.కానీ గ్రామపంచాయతీ కార్మికులకు ఎలాంటి పీఆర్సీ వర్తించలేదన్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి గ్రామపంచాయతీ కార్మికులందర్ని పర్మినెంట్ చేయాలని కోరారు.కారోబార్,బిల్‌కలెక్టర్లకు ప్రత్యేకస్టేటస్ కల్పించాలని జేఆర్వోలుగా నియమిస్తానన్న ప్రభుత్వం అందులో గ్రామపంచాయతీలో చదువుకున్న కార్మికులందరికీ అర్హత కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ, జిల్లా అధ్యక్షులు బందెలభిక్షం, జిల్లా నాయకులు మధు, లలిత,రాములు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్ఐకు ఆత్మీయవీడ్కోలు

నవతెలంగాణ-బొమ్మలరామారం



పోలీసు రిటైర్‌మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదని సీపీ సుధీర్‌బాబు అన్నారు.శనివారం రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండల పోలీస్‌స్టేషన్ పరిధిలో ఏఎస్ఐగా 35 ఏండ్లుఆ విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న ముక్కాముల అంజయ్యను రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో సీపీ సుధీర్‌బాబు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగనిర్వహణలో అంకితభావంతో పనిచేసి అందరి మన్ననలను పొందాడని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండల పోలీస్‌స్టేషన్‌పరిధిలో సుదీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సేవను మరువమన్నారు.పోలీసురిటైర్‌మెంట్ కేవలం తన వృత్తికే, కాని వ్యక్తిత్వానికి కాదని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

జిట్టా కోసం పాదయాత్ర

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

తెలంగాణ ఉద్యమ నేత జిట్ట బాలకృష్ణారెడ్డి సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని కోరుతూ జిట్టా అభిమానులు ఆదివారం పాదయాత్ర చేపట్టనున్నట్లు జుట్టు అభిమానసంఘం నాయకులు సేవార్తి మధు తెలిపారు.ఆదివారం ఉదయం ఎనిమిది గంటలకు భువనగిరి పరిధిలోని శ్రీ రేణుక ఎల్లమ్మతల్లి దేవాలయం నుంచి పాదయాత్ర ప్రారంభమై శ్రీయాదాద్రి లక్ష్మీ నారసింహస్వామి దేవాలయం వరకు కొనసాగుతుందని తెలిపారు.జిట్టా అభిమానులు సమయానికి హాజరుకావాలని కోరారు.

ఆలేరు అభివృద్ధి పనులకు నిధుల కేటాయింపు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు పురపాలక సంఘం పాలకవర్గ సభ్యుల సమావేశం చైర్మన్ వస్పరి శంకరయ్య అధ్యక్షతన, పురపాలక కమిషనర్ కె.లక్ష్మి సమక్షంలో పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తూ శనివారం నిర్వహించారు.పారిశుధ్య వాహనాలకు, జీపీఎస్ ట్రాకింగ్ సిస్టం ఫిట్టింగ్ ఏర్పాటు చేయాల్సి ఉన్నందున, పారిశుధ్యవాహనాలు 8 ఆటోలకు, ట్రాక్టర్లు జీపీఎస్ ట్రాకింగ్ సిస్టం సెట్టింగ్ చేయుటకు సుమారు రూ. 80 లక్షల నిధుల అంచనా వేశారు. బ్లీచింగ్,సున్నం బ్యాగుల కొనుగోలు చేయుటకు రూ.1.98లక్షలు, ఒకటో వార్డు నుండి, ఏడవ వార్డు మురికి కాలువల నిర్మాణం చేపట్టుట 2.97లక్షలు, పారిశుధ్య నిర్వహణలో భాగంగా ప్రస్తుతం ఉపయోగిస్తున్న పారిశుద్ధ్య వాహనాలు మరమ్మత్తులు పరికరాములు కొనుగోలు నిమిత్తం సుమారు రూ.99 లక్షలు ,పట్టణంలోని కుక్కల నివారణకు సమావేశంలో తీర్మానించామని మున్సిపల్ చైర్మెన్ మున్సిపల్ శంకరయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
నమస్తే తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
ఆదివారం | సెప్టెంబర్ 01, 2024 | www.navatelangana.com

ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు



- తీవ్ర ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

నవతెలంగాణ-చింతలపాలెం

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో మండలంలో ఏకధాటిగా శుక్రవారం నుండి భారీవర్షం కురుస్తుంది. బారివర్షం కురుస్తున్న విద్యాశాఖా మొద్దు నిద్ర విడలేదు. మండలంలో కొన్ని పాఠశాలలు విద్యార్థులు పాఠశాలకి వచ్చిన తర్వాత సెలవు ప్రకటించారు. బారి వర్షానికి వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి. దీంతో వాగులు దాటడానికి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దొండపాడు గ్రామంలో ఎర్ర వాగు ప్రవహించడం వల్ల విద్యార్థులు ట్రాక్టర్‌పై ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణిస్తున్నారు. భారి వర్షానికి మండల కేంద్రంలోని పాపిట్లమ్మ చెరువు పెద్ద ఎత్తున అలుగు పారింది. పురవీధుల్లో కూడా వర్షంనీరు చేరి వాగులు, వంకల మాదిరిగా వీధులన్నీ జలమయమయ్యాయి. నీరు పెద్ద ఎత్తున రోడ్ల మీధికి చేరాయి. ఎడతెరిపి లేని వర్షానికి పశువుల కాపరులు ఇబ్బందులకు గురవుతున్నారు.

వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొండమల్లేపల్లి ఎస్సై రామ్మూర్తి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో రానున్న రెండు, మూడు రోజులపాటు భారి నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రజలు ఎవరు కూడా పాత మిద్దెల ఇండ్లలో గాని పడవబడిన ఇండల్లో గాని ఉండవద్దని వ్యవసాయ పొలాలకు వెళ్లే రైతులు, కూలీలు, ప్రజలు నీళ్ల ప్రవహించే వాగుల వద్దకు గాని చెరువుల వద్దకుగాని వెళ్లొద్దని,విద్యుత్ స్తంభాలకు, ఐరన్ పోల్ స్తంభాలకు దూరంగా ఉండాలన్నారు.వర్షంలో పశువుల కాపరులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.వర్షాల కారణంగా ప్రజలకు ఎలాంటి సమస్య తలెత్తిన వెంటనే 100 నెంబర్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

గడువులోపు సీఎంఆర్ లక్ష్యాన్ని పూర్తి చేయాలి

- లక్ష్యం పూర్తి చేసిన వారికే వచ్చే ఖరీఫ్‌లో ధాన్యం కేటాయింపు
- బకాయిలు చెల్లించని యాజమాన్యంపై చర్యలు తప్పవు
- కలెక్టర్ తేజస్‌నంద్ లాల్‌పవార్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



గడువులోపు సీఎంఆర్ లక్ష్యాన్ని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరం నందు అదనపు కలెక్టర్ బిఎస్ లతతో కలిసి సివిల్ సప్లై అధికారులతో, మిలర్ల యాజమాన్యంతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2023-24 ఖరీఫ్, రబీ సీజన్ లక్ష్యాలను సెప్టెంబర్ 30వ తేదీ కల్లా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. గతంలో సీఎంఆర్ చెల్లించని వారిపై అలాగే నిర్లక్ష్యంవహించిన మిల్లర్లపై రెవిన్యూ రికవరీ యాక్ట్ ద్వారా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సీఎంఆర్ పెండింగ్ బకాయిలపై సివిల్ సప్లయ్ అదికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. మిల్లర్లు అందరు ఎ,బి రిజిస్టర్లు నిర్వహించాలని ప్రత్యేక బృందాల ద్వారా మిల్లులను పర్యవేక్షిస్తున్నట్లు, ఎక్కువ పెండింగ్ ఉన్న మిల్లర్లు మూడు షిఫ్ట్ లలో మిల్లులు నడిపించి సియమ్ఆర్ ఉత్పత్తి చేయాలని, రోజు వారి సియమ్ఆర్ డెలివరి రిపోర్ట్‌ని తమకు పంపించాలని అధికారులకు సూచించారు. వచ్చే ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం కేటాయింపు పారదర్శకంగా ఉంటుందని సియమ్ఆర్ లక్ష్యం పూర్తి చేసిన మిల్లర్లకే ధాన్యం కేటాయిస్తామని కలెక్టర్ తెలిపారు. అంతకుముందు అదనపు కలెక్టర్ బి ఎస్ లత మిల్లులలో పెండింగ్ ఉన్న 2023-24 ఖరీఫ్, రబీ సీజనలకి సంబంధించిన సీఎంఆర్ చదివి వినిపించారు. ఈ సమావేశంలో డి.సి.ఎస్.ఓ. డి రాజేశ్వర్, సివిల్ సప్లై కార్పొరేషన్ డియం టి యన్ ఎస్ ప్రసాద్, ఏ.సీ.ఎస్.ఓ. శ్రీనివాస్ రెడ్డి, సివిల్ సప్లై డిటిలు రాజశేఖర్, రాంరెడ్డి, నాగలక్ష్మి, విజయశేఖర్,మిలర్ల యాజమాన్యం, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

ఎమ్మెల్యే వీరేశంను అవమానపరిచిన వారిపై చర్యలు తీసుకోవాలని నిరసన

నవతెలంగాణ-భువనగిరి అర్బన్



యాదాద్రి భువనగిరి జిల్లాకేంద్రంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నీటిపారుదల శాఖ సమీక్షా సమావేశానికి విచ్చేసిన సందర్భంగా స్వాగతం పలకడానికి వెళుతున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను అవమానపరిచిన పోలీస్ అధికారి పై చర్యలు తీసుకోవాలని శనివారం స్థానిక జిలా కేంద్రంలోని జగ్జీవన్ రావ్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ బర్రె జహంగీర్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్, నాయకులు రాజేష్ నాయక్, శివశంకర్, రాజు,జగదీశ్వర్,రమేష్‌కుమార్, మాతయ్య,దేవేందర్ ,జహంగీర్, పాల్గొన్నారు.

హాలియా మున్సిపల్ కమిషనర్‌గా రామదుర్గారెడ్డి

నవతెలంగాణ-హాలియా



హాలియా మున్సిపల్ కమిషనర్‌గా రామదుర్గారెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపాలిటీ నుండి ఆయన బదిలీపై వచ్చారు.గతంలో ఇక్కడ పనిచేసిన మున్వర్ అలీ బదిలీపై చండూరు మున్సిపాలిటీకి వెళ్లారు.ఈ సందర్భంగా నూతన కమిషనర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధి, పరిశుభ్రతపై ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్టు తెలిపారు.

పొంగిపొర్లుతున్న వేములూరు ప్రాజెక్టు

నవతెలంగాణ-మఠంపల్లి

రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని వేములూరు ప్రాజెక్టు పొంగిపొర్లుతుంది.



వర్షాలులేక గత రెండు సంవత్సరాలుగా పూర్తిగా ఎండిపోయిన ప్రాజెక్టు ఇటీవల సాగర్ ప్రాజెక్టు నుండి ఎడమ కాలుకు నీరు విడుదల చేయడంలో కొంతమేర ప్రాజెక్టులో మీరు చేరింది. నియోజకవర్గంలో ఉన్న చెరువులలో నీరు లేక నిన్నటి వరకు వెలవెల పోయి కనిపించాయి.రాత్రి నుంచి కురుస్తున్న వర్షంతో అన్ని చెరువులు జలకల సంతరించు కుంటున్నాయి. వర్షాలతో భూగర్భ జలాలు పూర్తిస్థాయిలో పెరిగే అవకాశం ఉంది.సాగర్ గేట్లు ఎత్తి కిందకి నీళ్ల విడుదల చేస్తుండడంతో, పులిచింతల ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండింది, దీంతో కృష్ణా బ్యారేజ్ కి నీటిని వదులుతున్నారు. మట్టపల్లి వద్ద కృష్ణానది నిండుకుండల కదలాడుతుంది. మట్టపల్లి ఆలయానికి ఏర్పాటుచేసిన కరకట్ట లీకుల వల్ల ఆలయంలో చేరుతున్న నీటిని ఆలయం వారు పెద్దపెద్ద మోటార్లు పెట్టి ఆనీటిని బయటికి తోడేస్తున్నారు. నియోజకవర్గంలోని కృష్ణనది పరివాహక ప్రాంతమైన పాల్కవీడు,మఠంపల్లి, మేళ్లచెరువు, చింతలపాలెం మండలాల చివరి గ్రామాల ప్రజలు కృష్ణా నది వైపు వెళ్ళవద్దని అధికారులు హెచ్చరించారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

భారీ వర్షాల దృష్ట్యా మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇంచార్జి తహసిల్దార్ లాలునాయక్ శనివారం ప్రకటనలో తెలిపారు. ఎవరైనా అపదలో ఉంటే వెంటనే 100కి ఫోన్ చేసి సహాయం పొందవచ్చన్నారు. పొలాల్లో విద్యుత్ మోటర్ల వద్ద రైతులు జాగ్రత్తగా ఉండాలన్నారు. అనేక ప్రాంతాలలో శుక్రవారం నుంచి వాతావరణం ఒక్కసారిగా చల్లబడి, పలు చోట్ల చినుకులు పడుతుండడంతో రాష్ట్రంలో పలు జిల్లాలలో భారీ వర్షాలతో ఇప్పటికే వాతవరణ శాఖ రానున్న ఐదు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ఒక ప్రకటనలో వెల్లడించిందని, నైరుతి రుతుపవనాలు మరింత వేగంగా విస్తరిస్తాయని, తుఫాన్ ప్రభావంతో వర్షం కురుస్తుందని వాతావరణ కేంద్రం ఒక ప్రకటనలో వెల్లడించిందని పేర్కొన్నారు.

5న వికలాంగుల మహాసభ

- ఎన్పీఆర్డీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు అర్వపల్లి లింగయ్య

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్



వికలాంగుల హక్కుల జాతీ య వేదిక ఎన్‌పిఆర్‌డి సూర్యాపేట నియోజకవర్గ పరిధిలో గల మండల మహా సభలను సెప్టెంబర్ 5వ తేదీన జయప్రదం చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్‌పిఆర్‌డి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు అర్వపల్లి లింగయ్య అన్నారు. శనివారం సూర్యాపేట మండల పరిధిలోని టేకుమట్ల గ్రామంలో మహాసభకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ఐదు శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, అనేకమైన సమస్యల పైన ఈ మహాసభలో చర్చించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్క వికలాంగులు ఈ మహాసభలో పాల్గొని తమ యొక్క సూచనలు సలహాలు ఇవ్వాల్సిందిగా వికలాంగులను కోరారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు కే వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

శంకరనారాయణ రచించిన వెంకటేశ్వర శతకం ఆవిష్కరణ

- శతకం సులభ శైలిలో రాయడం అభినందనీయం
- రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మెన్ వకులాభరణం కృష్ణమోహన్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



హాస్యబ్రహ్మగా ప్రసిద్ధి చెందిన శంకరనారాయణ వెంకటేశ్వరస్వామి మీద భక్తితో వెంకటేశ్వర శతకం రాయడం అద్భుతమని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మెన్ వకులాభరణం కృష్ణమోహన్ అభినందించారు.అందరికి అర్థమయ్యే విధంగా ఈ శతకాన్ని సులభ శైలిలో రాశారన్నారు.హైదరాబాద్‌కు చెందిన రమ్య ఆధ్వర్యంలో యాదాద్రిలో శనివారం జరిగిన స్వర్ణగిరి సంగీత నృత్య సమ్మేళన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి వెంకటేశ్వర శతకాన్ని ఆవిష్కరించి అనంతరం మాట్లాడారు.అనంతరం స్వర్ణగిరి ఆలయ చైర్మెన్ మానేపల్లి రామారావు మాట్లాడుతూ శంకరనారాయణ తనకు భక్తి లేదంటూనే వెంకటేశ్వరస్వామి మీద గొప్ప శతకం రాశారని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న పాటల రచయిత, స్వరకర్త రాయారావు విశ్వేశ్వర్‌రావు పుస్తక సమీక్ష చేసి ఈ శతకంలో ఉన్న 108 పద్యాలు ఆణిముత్యాల్లాంటివని కొనియాడారు.శతక కవి డా.శంకరనారాయణ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుంచి శ్రీశైలం, కాణిపాకం, శ్రీ కాళహస్తి వంటి దివ్య క్షేత్రాలలో తమ కళా బృందాలతో ప్రదర్శనలు చేయుంచి మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకున్న రమ్య స్వర్ణగిరిలో తన వేంకటేశ్వర శతకం ఆవిష్కరణకు అవకాశం కల్పించారని పేర్కొన్నారు.రాష్ట్రం నాలుమూలల నుండి వచ్చినప్పుడు బాల కళాకారులు తమ ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు. శ్రీ రాగరమ్య సంస్థ వ్యవస్థాపకురాలు రమ్య ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సంగీత నృత్య గురువులైన లాస్యభారతి, స్వప్న, భరణి, అపర్ణ, సౌజన్య, గౌతమి, అనిత, పద్మలత తదితరులు తమ శిష్యబృందాలతో వచ్చి కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

.వీధికుక్కలతో భయం.. భయం

- మర్యాలలో శునకాల స్వైరవిహారం
- బయటకు రావాలంటేనే భయపడుతున్న జనం
- కుక్కలు బెడదను నివారించాలని స్థానికులు వేడుకలు

నవతెలంగాణ-బొమ్మలరామారం



బొమ్మలరామారం మండలంలోని మర్యాల గ్రామంలో వీధికుక్కలు రోజురోజుకు పెరుగిపోతున్నాయి.విధుల్లో స్వైరవిహారం చేస్తున్నాయి, చిన్నపిల్లలను బయటకి ఆడుకోవడానికి పంపాలంటే తల్లులు జంకుతున్నారు. విధులు గుంపులుగుంపులుగా స్వైరవిహారం చేస్తుండడంతో ఇండ్ల నుంచి బయటకు వెళ్లి రావాలన్నా ఆచితూచి ముందుకు అడిగేయాల్సిన పరిస్థితి.. బైకుపై వెళ్తున్నప్పుడు కంగారు.. పిల్లలను పనుల మీద బయటకు పంపించాలన్నా భయం... భయం చిన్నారులు ఇంటిముందు సరదాగా ఆడుకోవాలని ఆందోళన తప్పడం లేదు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని, ఏ కుక్క ఎక్కడినుంచి దాడికి తెగబడి ప్రాణాలు తీస్తుందేమోనన్న భయంతో గ్రామప్రజలు కాలాన్ని గడుపుతున్నారు.కుక్కలు బెడద రోజురోజుకు అధికమవుతున్న ఎవరు ఈ సమస్యను పట్టించుకోవడంలేదని పలువురు వాపోతున్నారు.గతంలో వీధికుక్కల బారిన పడి చిన్నారులు గాయపడిన సందర్భాలు కూడా ఉన్నాయి.గ్రామానికి చెందిన రైతు ముత్యాల నరేందర్‌రెడ్డి తన పొలం వద్ద దూడను రాత్రి సమయంలో బయట కట్టి వేయడంతో అట్టి దూడను వీధికుక్కలు దాడి చేసి చంపేశాయి.ఇలా చాలామంది రైతులు యొక్క బర్రెలు, ఆవులు, మేకలపై వీధి కుక్కలు దాడి చేస్తున్నాయి.అంతేగాకుండా చాలామంది కుక్కకాటుకు గురవుతున్నారు.రాత్రి వేళల్లో వీధి కుక్కలు అరుస్తుండడంతో నిద్ర పట్టని పరిస్థితులు నెలకొంటున్నాయి.రోడ్డుపై తిరుగుతున్న వాహనాలపై వెళ్లేవారిని వెంబడిస్తూ వారిని గాయాలపాటు చేస్తున్నాయి.మండలకేంద్రంలో పాటు వివిధ



గ్రామాల్లో సమీపంలోని కల్వర్టుల వద్ద చెరువులు వద్ద కోళ్ల వ్యర్థాలను తింటున్న కుక్కలు వాహనాలదారుల పైకి వస్తున్నాయి.రోడ్డు పక్కనే వ్యర్థాలు పారపోయవద్దని అధికారులు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని స్థానికులు చెబుతున్నారు. ఎవరు లేని సమయంలో వీధి కుక్కలు మూగజీవులను చంపి దూరం తీసుకెళ్లి తింటున్నాయి.చాలామంది బాధితులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో చికిత్స చేయించుకుంటున్నారు.అధికారులు మాత్రం విఫలమవుతున్నారు.చాలా గ్రామాల్లో తరచూ ఇలాంటి దాడులు జరుగుతున్నాయని సంబంధిత అధికారులు మాత్రం ఏమి పట్టనట్టు వ్యవహరిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు.కర్ర లేనిదే బయటకు రాలేని పరిస్థితి విధుల్లో కుక్కలు చేస్తుండడంతో గ్రామ ప్రజలు ఇంటి నుంచి బయటకు వెళ్లాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సి వస్తుంది. వివిధ పనులు నిమిత్తం కాలినడక బయటకు వెళితే చేతిలో కర్ర లేకుండా బయటకు వెళ్లలేక పోతున్నామని పలువురు వాపోతున్నారు. ఇప్పటికీ గ్రామాల్లో పలువురు చిన్నారులతో పాటు పెద్ద వారు కుక్క కాటుకు గురయ్యారు.అయినా వీధి కుక్కలు నియంత్రణకు అధికారులు తీసుకుంటున్న చర్యలు కరువయ్యాయన్న ఆరోపణలు ఉన్నాయి.వీధి కుక్కలు నియంత్రణకు చర్యలు చేపట్టాల్సిన ఆయా శాఖల అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శలు వినిపిస్తున్నాయి.

గ్రామంలో కుక్కల బెడదతో ఇబ్బందులు పడుతున్నాం
పాములపర్తి నరేష్ చారి, మర్యాల

కొన్ని రోజుల ముందు పాములపర్తి రాందాస్‌చారికి వీధికుక్క అతి దారుణంగా దాడి చేసి గాయపరిచింది.కాలనీవాసులు అది మరవక ముందే మరో వీధి కుక్క పాములపర్తి పరమేశ్‌చారికి కాలుకి కాటు వేసి గాయం చేసింది.వరుసగా రెండుఘటనలు జరగడంతో కాలనీవాసులు, గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు.వెంటనే అధికారులు పట్టించుకుని వీధికుక్కల నుండి రక్షణ కల్పించాలని కోరుతున్నారు.

పదేండ్ల పాలనపై చర్చ చేసుకోవాల్సిన అవసరం ఉంది

- భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

బీఆర్ఎస్ ప్రభుత్వలో, పది సంవత్సరాల పాలనపై చర్చ చేయాల్సిన అవసరం ఉందని, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి బీఆర్ఎస్ నేతలకు శనివారం ఒక ప్రకటనలో సవాల్ విసిరారు. కాంగ్రెస్‌పై కేసీఆర్ కథన బేరి అని ఒక పత్రికలో వచ్చిందని, కేసీఆర్ ప్రజల్లోకి కథనభేరితో రావడానికి కాంగ్రెస్ స్వాగతిస్తుందన్నారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 8 నెలల పాలనాలో, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను అసెంబ్లీకి రావాలని అనేకమార్లు స్వాగతించిందని గుర్తు చేశారు. అసెంబ్లీ సమావేశాలకు హాజరై రాష్ట్రానికి పెద్దదిక్కుగా, కాంగ్రెస్ తప్పు చేసినట్లయితే నిలదీస్తూ, తగు సూచనలు చేయాలని విజ్ఞప్తి చేశారు. మాజీ సీఎం కేసీఆర్ 8 నెలల నుండి బిజీగా ఉన్నారని, ఓటమిని తట్టుకోక కొన్ని రోజులు, కూతురు ఎమ్మెల్సీ కవిత జైలుకు వెళ్లగా బెయిల్ బెల్ కోరుతూ, బయట ప్రపంచానికి మొఖం చూపలేక మరికొన్ని రోజులు ప్రజల మధ్యకు రాలేదన్నారు. తెలంగాణ ప్రజల గురించి గానీ, తెలంగాణలో ఏం జరుగుతుందనిగాని ఇన్ని రోజులు పట్టించుకోలేదని, తెలియదని, అంటీముట్టనట్టు ఉన్నారని, ఇప్పుడు ప్రజల్లోకి వస్తానంటున్న ఆయనను , కాంగ్రెస్ పక్షాన, పార్లమెంటు సభ్యునిగా స్వాగతిస్తున్నానని పేర్కొన్నారు.

విద్యాబుద్ధులు నేర్పిన గురువుకు ఆత్మీయసన్మానం

నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని తమ్మడపల్లి ప్రాథమిక పాఠశాలలో 2002 లో ఉపాధ్యాయురాలుగా పనిచేసిన శ్రీ రేఖకు శనివారం తమ్మడపల్లిలోని తమ బంధువుల ఇంటిలో శుభకార్యానికి వచ్చిందన్న విషయం తెలుసుకున్న ఆనాటి పూర్వవిద్యార్థులు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు.విద్యార్థులను కలుసుకున్న ఉపాధ్యాయురాలు శ్రీ రేఖ విద్యార్థుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.తమ్మడపల్లి ప్రాథమిక పాఠశాలలో 8 ఏండ్లుగా విద్యాబోధన అందించిన ఆ ఉపాధ్యాయురాలు తన జ్ఞాపకాలను విద్యార్థులతో పంచుకున్నారు.చాలాకాలం తర్వాత తమ ఉపాధ్యాయురాలుని చూసిన ఆనాటి విద్యార్థులు ఎంతో ఆనందంతో తమ జ్ఞాపకాలను నెమరేసుకున్నారు.ఈ కార్యక్రమంలో పీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మెన్ చెల్లం పాండురంగారావు, ఉపాధ్యాయులు ఉమాశంకర్ రావు,శ్రీలత కొట్టం శ్రీనివాస్,పూర్వ విద్యార్థుల చెల్లం నర్సింగరావు,శివ అనిల్, కొట్టం సరిత,హుస్సేన్,రమేష్,పవన్,తదితరులు పాల్గొన్నారు.

చెరువులా తలపిస్తున్న విద్యుత్, మున్సిపల్ కార్యాలయాలు

- పట్టించుకోని విద్యుత్ అధికారులు

నవతెలంగాణ-మిర్యాలగూడ



పట్టణ నడిబొడ్డు ఆర్టీసీ బస్టాండ్ పక్కనే ఉన్న విద్యుత్, పారిశుధ్యం మెరుగుపరిచే మున్సిపల్ కార్యాలయాలు చెరువుల తలపిస్తున్నాయి.చిన్న వర్షం వస్తే చాలు కార్యాలయాలు ఆవరణలో వర్షపు నీరు నిలవండి చరువుకుంటలా దర్శనమిస్తున్నాయి..ఇక ఎడతెరిపి లేకుండా వర్షం కురిస్తే కార్యాలయాల ముఖ ద్వారం నుండి లోనికి వెళ్లే 50 అడుగుల మేర కార్యాలయం ఆవరణ మొత్తం వర్షపు నీటితో నిండుతుంది. తాజాగా రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో కార్యాలయంలో వర్షపు నీరు చేరింది.కార్యాలయంలోకి వచ్చే విద్యుత్,మున్సిపల్ అధికారులు, సిబ్బంది, కరెంట్ బిల్లులు చెల్లించే వినియోగదారులు, వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు, ముఖ్యంగా మహిళలు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. ప్రజల కష్టాలు తీర్చాల్సిన అధికారుల కార్యాలయాలలే ఈ విధంగా దర్శనమిస్తునడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

బూర ఆంజనేయులు ఉద్యోగ విరమణ సభ

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు పట్టణానికి చెందిన ఉపాధ్యాయులు బూర ఆంజనేయులు ఉపాధ్యాయుడిగా సేవలందించి శనివారం పదవి విరమణ చేశారు. క రాష్ట్ర బీసీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ బూర వెంకటేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు బొమ్మకండి బాలరాజు , డాక్టర్ ప్రభాకర్, జి.నరేందర్,వెంకటేష్, దూడలచంద్రమౌళి ,హరిశంకర్, శ్రీనివాసు, సిద్ధులు, బాబా, మదన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో పర్యవేక్షణ మెరుగుపరచాలని వినతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

జిల్లాలోని అన్ని గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో అధికారుల నిరంతర పర్యవేక్షణ అవసరమని, అందుకోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరుతూ, ప్రజా పర్యవేక్షణ కమిటీ, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో కలెక్టర్ హనుమంత్ కె జెండగేకు శనివారం వినతిపత్రం అందజేశారు. సీజనల్ వ్యాదుల బారిన పడకుండా నివారణ చర్యలు తీసుకోవాలని వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, దానితోపాటు బోజనాలు, త్రాగునీరు కి సంబంధించి నిరంతర తనిఖీలు నిర్వహించాలని,విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు ఆరోగ్యం విషయంలో పర్యవేక్షణ లోటు లేకుండా చూడాలని కోరారు.వినతిపత్రం అందజేసిన వారిలో ప్రజా పర్యవేక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ సురుపంగ శివలింగం, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ ఉన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

సంఘ విద్రోహ శక్తుల నిర్మూలనకు,శాంతి భద్రత పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని ఆలేరు ఎస్ఐ కె.రజనీకర్ అన్నారు.శనివారం నవతెలంగాణతో ఆయన మాట్లాడారు. ఆలేరు మండల ,పట్టణ పరిసరాలలో అనుమానితులు సంచరించినట్టయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.గణేష్ నవరాత్రుల ఉత్సవాల గురించి మాట్లాడుతూ కమిటీ సభ్యులు, ప్రజలు ప్రశాంతవరణంలో వినాయకచవితి ఉత్సవాలు జరుపుకోవాలని చెప్పారు.డీజేలకు పర్మిషన్ లేదన్నారు.పోలీసులను సంప్రదిస్తూ, ఆన్లైన్లో ఉత్సవ కమిటీ సభ్యులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.

రైతులు నుంచి దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-మునగాల



రుణ మాఫీకాని రైతులు నుండి రేషన్‌కార్డుల కోసం శనివారం దరఖాస్తులు స్వీకరించినట్లు మండ వ్యవసాయ అధికారి బుంగారాజు తెలిపారు. బరాఖత్‌గూడెం, ముకుందాపురం, కృష్ణానగర్ గ్రామాల్లో నుండి 69 మంది రైతుల నుంచి దరఖాస్తుల సేకరించినట్లు చెప్పారు.తిరిగి సోమవారం నుంచి గణపవరం,తిమ్మారెడ్డిగూడెం, కొక్కిరేణి గ్రామాల్లో రైతులనుంచి దరఖాస్తులు తీసుకుంటామని చెప్పారు. రైతులు తమకు అందుబాటులో వుండాలని కోరారు.

వర్షపు నీటితో నిండిపోయిన ప్రభుత్వ కార్యాలయాలు

- ప్రభుత్వ భవనాలకు పొంచి ఉన్న ప్రమాదం
- కుంటలను తలపిస్తున్న ప్రధాన రహదారులు

నవతెలంగాణ-నాంపల్లి



శుక్రవారం రాత్రి నుండి కురుస్తున్న వర్షాలకు నాంపల్లి మండలకేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలలో, ప్రధాన రహదారులపై వర్షపు నీరు చేరి నీటి కుంటలను తలపిస్తున్నాయి.పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే ప్రజలు, రహదారుల వెంట వెళ్లే వాహనదారులు పాదాచారులు, రోడ్డు వెంట ఉన్న నివాసగృహాల వారు వర్షపు నీటితో తీవ్ర అసౌకర్యానికి గురై ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి.నాంపల్లి మండలకేంద్రం నుండి కొండమల్లేపల్లి వెళ్లే ఆర్అండ్‌బీ ప్రధానరహదారి వెంట ఉన్న గుమ్మన్న కుంటలో సుమారు 15 -20 ఏండ్ల కింద ప్రభుత్వ కార్యాలయాలు పోలీస్‌స్టేషన్, తహసీల్దార్ కార్యాలయం, స్త్రీ శక్తి భవన్‌లను నిర్మించారు.ఈ కార్యాలయాలను లోతట్టు ప్రాంతంలో నిర్మించినప్పటికి వర్షపు నీరు నిలువ ఉండకుండా కార్యాలయాలకు రెండువైపులా ఉన్న రెండు కల్వర్టుల (తూములు) ద్వారా కింది భాగంలోని కోమటికుంటలోకి నీరు వెళ్లి పోతుండేవి. నాలుగైదేండ్ల కింద పోలీస్‌స్టేషన్‌కు దక్షిణం వైపున మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ముందు భాగంలో, తహసీల్దార్ కార్యాలయానికి ఉత్తరం వైపున ఉన్న నీరు బయటికి వెళ్లే మార్గాలను రియల్ ఎస్టేట్ వ్యాపారులు వెంచర్లు చేసి వర్షపు నీరు బయటికి వెళ్లకుండా పూర్తిగా మూసివేయడంతో ప్రస్తుతం వర్షపు నీరు ఎటు వెళ్లలేని పరిస్థితి ఏర్పడి పోలీస్ స్టేషన్, స్త్రీ శక్తి భవన్, తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ, మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ముందు చేరి నీటి కుంటలుగా మారిపోయాయి. దీంతో కార్యాలయాలలోకి ప్రజలు, అధికారులు వెళ్లే పరిస్థితి లేకుండా ఇబ్బందికరమైన పరిస్థితులు ఏర్పడ్డాయి.ప్రభుత్వ భవనాల చుట్టూ నీరు నిలవడంతో భవనాలు కూడా కూలిపోయే ప్రమాదం ఉన్నదని వాటి మనుగడ కూడా ప్రశ్నార్థకమేనని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.అదేవిధంగా అంబేద్కర్ చౌరస్తాలో, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదురుగా, ఉప్పరిగుడంలో రోడ్డు పక్కన నివాస గృహాల మధ్య వర్షపునీరు పెద్దఎత్తున నిలువ ఉండడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. అధికారులు వెంటనే వర్షపు నీటిని నిలువ ఉండకుండా వెళ్లే విధంగా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

నూతన కల్వర్టులను నిర్మిస్తాం
ఆర్అండ్‌బీ ఏఈ ఎస్. శ్రీనివాస్

ప్రస్తుతం నాంపల్లి నుండి కొండమల్లేపల్లి రోడ్డు, నాంపల్లి నుండి బంగారిగడ్డ రోడ్డు డబుల్ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి.ఈ మార్గాలలో గతంలో ఉన్న ప్రతి కల్వర్టును తిరిగి నిర్మించడం జరుగుతుంది.పూడ్చివేసిన కల్వర్టులను కూడా పునరుద్ధరించి వాటి స్థానంలో నూతన కల్వర్టులను నిర్మించి నీరు నిల్వ ఉండకుండా చూస్తాం.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
ఆదివారం | సెప్టెంబర్ 01, 2024 | www.navatelangana.com

గాంధీపార్కు అభివృద్ధి పనులను పూర్తిచేయాలని వినతి



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని గాంధీ పార్కు అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేయాలని కోరుతూ 12వ వార్డు కౌన్సిలర్ తాడూరి శిరీషపరమేశ్ శనివారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజుకు వినతిపత్రం అందజేశారు.గాంధీపార్కు అభివృద్ధికి సంబంధించిన నిధులను సంవత్సరం కింద మంజూరుచేయడం జరిగిందన్నారు.ఈ పనులకు సంబంధించి కాంట్రాక్టర్ పనులు చేయడంలో ఆలస్యం చేస్తున్నారని పేర్కొన్నారు. పనులను త్వరగా పూర్తిచేయించి, పార్కు అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. గాంధీ పార్కు ప్రజలు లోతట్టు ప్రాంతంలో ఉన్నారని, తక్షణమే చర్యలు చేపట్టి డ్రయినేజీ నిర్మాణపనులను త్వరగా పూర్తిచేయించాలని కోరారు.

'ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి'

నవతెలంగాణ-అర్వపల్లి



ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఉప వైద్యఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గాజుల చంద్రశేఖర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం రిజిస్టర్, రికార్డ్స్ పరిశీలించారు. సిబ్బందితో ఆయన మాట్లాడుతూ ప్రజలలో సీజనల్ వ్యాధుల పట్ల ముందు జాగ్రత్తగా అవగాహన కల్పించాలని ప్రస్తుత సీజన్లలో ఎక్కువగా డెంగ్యూ, చికెన్ గున్యా కేసులు వస్తున్నందున ఆశ కార్యకర్తలు, ఇంటింటికి వెళ్లి లార్వాను నివారించే విధంగా ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వం ఆరోగ్య పరమైన చర్యలు తీసుకుంటున్న చర్యలను ప్రజలలో ఆశ కార్యకర్తలు ఆరోగ్య సిబ్బంది అవగాహణ కల్పిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ.విధులలో ఎవరైనా ఆరోగ్య సిబ్బంది నిర్లక్ష్యం వహించిన వారి శాఖ పరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మణిదీప్,సిహె చ్ ఓ మాలోతు బిచ్చునాయక్, సూపర్ వైజర్ లలిత, అరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

కూలిపోయే దశలో తహసీల్దార్ కార్యాలయం



- నిజం కాలం నాటి కార్యాలయం
- వర్షం కురుస్తున్నప్పుడు ఇబ్బందులు పడుతున్న ఉద్యోగులు

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం శిథిలావస్థలో ఉండి కూలిపోవడానికి సిద్ధంగా ఉంది. గతంలో నిజాం నవాబు నాటి కాలంలో నిర్మించినదిగా, సుమారు వంద సంవత్సరాలకు పైబడిన కార్యాలయంగా చెబుతున్నారు. భువనగిరి మండలంలోని 34 గ్రామపంచాయతీలకు రెవెన్యూకు సంబంధించి అంశాలకు తహసీల్దార్ కార్యాలయానికి నిత్యం వందల సంఖ్యలో వస్తుంటారు. గత ప్రభుత్వం తాసిల్దార్లకు అగ్రికల్చర్ ల్యాండ్‌ను రిజిస్ట్రేషన్ చేయడానికి తాసిల్దార్ కార్యాలయాన్ని మండలపరిధిలో రిజిస్టర్ కార్యాలయంగా మార్చింది. ఇదంతా బాగానే ఉన్నప్పటికీ, ఏదైనా తేలికపాటి వర్షం వచ్చిందంటే తహసీల్దార్ కార్యాలయం పూర్తిగా కురుస్తుంది. రూములలోకి వర్షపు నీరు వచ్చి చేరుతుంది.

కంప్యూటర్లకు కవర్లు కప్పుతున్న సిబ్బంది...

తహసీల్దార్ కార్యాలయంలోని కంప్యూటర్లు వర్షపు నీటికి తడవకుండా, వర్షపు కవర్లు బ్యానర్లు కప్పుతున్నారు.రికార్డు సెక్షన్‌లో రూము కురవడం వల్ల రికార్డులు తడిసే ప్రమాదం ఉంది. రికార్డులను కవర్లతో కప్పి ఉంచుతున్నారు.

పూర్తిగా కురుస్తున్న సర్వేయర్ రూమ్...

తహసీల్దార్ కార్యాలయంలో సర్వేయర్ రూము పూర్తిగా కురుస్తుంది.కనీసం ఆ రూమ్‌లో వర్షం కురుస్తున్నప్పుడు నిల్చడానికి చోటు ఉండదు.

కార్యాలయం పై మొలకెత్తిన చెట్లు...

తహసీల్దార్ కార్యాలయం నిజాం నాటి కాలంలో నిర్మించినట్లు, ఆ కార్యాలయం శిథిలావస్థకు చేయడంతో కార్యాలయంపై చిన్నచిన్న మొక్కలు మొలిచాయి. ఆ మొక్కలు మొలవడంతో తహసీల్దార్



కార్యాలయం ఎంత ప్రమాదకరంగా ఉందో మనంఅర్థం చేసుకోవచ్చు.

10 రూమ్‌లతో తహసీల్దార్ కార్యాలయం...



తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, రికార్డు గది, రిజిస్టర్ కార్యాలయం, సిబ్బంది కార్యాలయం,జనన మరణాల ధ్రువీకరణ, సర్వేయర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంతో పాటు మారో మూడుగదులు ఉంటాయి.మా 20 మందికి పైగా సిబ్బంది ఉద్యోగం చేస్తుంటారు. వర్షం వస్తే తాసిల్దార్ కార్యాలయానికి రావడానికి ఉద్యోగులు భయపడుతూ బిక్కుబిక్కుమంటూ జీవనం గడుపుతున్నారు.

పై అధికారులకు నివేదించాం

తహసీల్దార్- అంజిరెడ్డి

తహసీల్దార్ కార్యాలయం శిథిల అవస్థకు చేరిన విషయంపై నవతెలంగాణ తహసీల్దార్ అంజిరెడ్డిని సంప్రదించగా కార్యాలయం శిథిలావస్థలో ఉందని తెలిపారు. కార్యాలయం శిథిలావస్థకు చేరిన విషయంపై జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపినట్లు, కార్యాలయంలో వర్షం కురిసినప్పుడు కొంత ఇబ్బంది జరుగుతున్నది వాస్తవమేనని తెలిపారు.కంప్యూటర్లకు, రికార్డు సెక్షన్లో రికార్డులు వర్షానికి తడవకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు.

దంచి కొడుతున్న వర్షం

- జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు.. జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ జారీ

నవతెలంగాణ-సూర్యాపేట



బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం వాయుగుండంగా మారడంతో వానలు దంచి కొడుతున్నాయి. దీంతో గత రెండు రోజుల నుంచి జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాల కారణంగా జలాశయాలు, కాల్వలు, చెరువులు పొంగి పొర్లుతున్నాయి. వాయు గుండం నేపథ్యంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో ఈ క్రమంలో హైదరాబాద్ వాతావరణ కేంద్రం సూర్యాపేట జిల్లాకు అరేంజ్ అలర్ట్ జారీ చేసింది. జిల్లా వ్యాప్తంగా 1072.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. ప్రధానంగా చిలుకూరు మండలం లో 99.8 అధికశాతంలో వర్షపాతం నమోదు కాగా తక్కువ స్థాయిలో పాలకీడు మండలంలో 1.0 మిల్లీమీటర్ల వర్షం మాత్రమే కురిసింది. ఈ క్రమంలో జిల్లాలో కురిసిన వర్షపాతం ను పరిశీలిస్తే... చిలుకూరు మండలం లో 99.8, హుజుర్‌నగర్‌లో86.3, నాగరంలో 80.9, కోదాడలో 76.5, చింతలపాలెంలో 76.3, తిరుమలగిరిలో 72.0, నడిగూడెంలో 70.0, అనంతగిరిలో 58.3, జాజిరెడ్డి గూడెంలో 49.5, మఠంపల్లిలో 46.9, నెరేడుచర్లలో 39.7, సూర్యాపేటలో 39.0, పెన్ పహాడ్‌లో 36.9, తుంగతుర్తిలో 34.8, మద్దిరాలలో 34.7, మోతె మండలంలో 33.7, మునగాలలో 32.0, గరిడే పల్లిలో 28.7, నూతనకల్‌లో 28.5, ఆత్మకూరుయస్‌లో 28.3, చివ్వేంలలో 19.2, పాలకీడులో 1.0, మెల్లచెర్వులో 0.0 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయింది.

అక్రమ కట్టదాలతో రోడ్లపై వరద నీరు..

జిల్లా కేంద్రంలో అక్రమ కట్టడాలతో రోడ్లపై వరద నీరు ఎక్కడికక్కడ నిలిచిపోయింది. అనుమతులు లేకుండా అక్రమంగా ఇండ్ల కట్టడాలు చేపట్టడంతో కురిసిన భారీ వర్షాలకు వరద నీరంతా రోడ్లపై నిలిచి ప్రజలు ఇబ్బందులు పడ్డ సంఘటన జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. రియల్‌ఎస్టేట్ వ్యాపారస్తులు పురపాలక సంఘం ద్వారా అరకొర అనుమతులు తీసుకుని రోడ్లు, డ్రైనేజీ కాలవలు లేఅవుట్‌లో చూపకుండానే అమ్ముకుంటున్నారు. దీంతో వర్షాకాలం సమయంలో వరద నీరు ఎక్కడికక్కడే నిలిచిపోతుంది. ఆదేవిధంగా ఖమ్మం ఎక్స్ రోడ్ లోగల మూసి కాలువ నుండి నాలా 60 ఫీట్ల రోడ్డు నుండి తేజ థియేటర్ వర్కు పొడుగూతా విస్తరించి ఉన్నది. ఈ నాలను ఆక్రమించుకుని నిర్మాణాలు చేపట్టడంతో నాలా పలుచోట్ల కుదించుకుపోయింది.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

అధిక వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు, రైతులు, వాహనదారులు, ప్రయాణికులు అత్యంత అప్రమత్తంగా ఉండాలి. ప్రమాదాలకు దూరంగా ఉండాలని యస్పీ విజ్ఞప్తి చేశారు. అత్యవసర సమయాల్లో వేగంగా స్పందించి సేవలు అందించాలని సిబ్బందిని అదేశించారు. ఏదైనా అత్యవసరమైతే స్థానిక పోలీసులకు, డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసు సేవలను పొందవచ్చని సూచించారు. నీటి ప్రవాహం వద్దకు సెల్ఫీ ఫొటోస్ కోసం వెళ్ళవద్దని, ప్రమాదాల బారిన పడొద్దని హెచ్చరించారు.



పరిశుభ్రత లేక అస్వస్థతకు గురవుతున్న బాలికలు

- నవతెలంగాణ కథనానికి స్పందించి పాఠశాలను సందర్శించిన డీఎంఓ దుర్గయ్య

నవతెలంగాణ-శాలిగౌరారం

వాతావరణంలో వస్తున్న మార్పుతో కేజీబీవీ పాఠశాలలో పరిశుభ్రత లోపించి బాలికలకు ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని జిల్లా డిఎంఓ దుర్గయ్య పేర్కొన్నారు. నవతెలంగాణ వరుస కథనాలతో స్పందించిన ఆయన శనివారం కేజీబీవీ పాఠశాలను సందర్శించి విద్యార్థినిలకు, వైద్య పరీక్ష నిర్వహించారు. పాఠశాలలో పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్త పరీక్ష నమూనాల లో నెగిటివ్ రిపోర్టు వచ్చినట్లు పేర్కొన్నారు., వైరల్ ఫీవర్స్ మాత్రమే ఉన్నట్లు నిర్ధారించారు. వైరల్ ఫీవర్స్ వస్తున్న కారణంగా దోమలపై నివారణకు చర్యలు చేపట్టి , పాఠశాల పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. క్లాస్ రూములకు దర్మోంట్రయిస్, శానిటేషన్ చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి. క్షేత్రస్థాయి వైద్య అధికారి, పాఠశాల ఇన్చార్జి ఎస్ ఓ నాగరాణి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



అంగన్వాడీ కేంద్రానికి నాణ్యమైన ఆహార పదార్థాలు తీసుకోవాలి

- జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

అంగన్వాడీ కేంద్రానికి సప్లై చేసిన ఆహార పదార్థాలు పాలు, గుడ్లు, పప్పు మొదలైనవి నాణ్యమైనవి మాత్రమే చెక్ చేసుకున్న తర్వాత బయోమెట్రిక్ వేసి సప్లయర్ నుండి తీసుకోవాలనీ జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణి కోరారు.శనివారం చీకటిమామిడి, నందనం, బొల్లెపల్లి సెక్టార్లలో జరిగిన అంగన్వాడీ టీచర్స్ సెక్టర్ సమావేశానికి హాజరై మాట్లాడారు. కేంద్రాలలో ప్రతిరోజు ఆహార పదార్థాలను పరిశీలించుకుని అందులో పాడైపోయినవి ఏవైనా ఉన్నట్లయితే పడవేయాలనారు.ఎక్స్పైరీ తేదీ దాటినవి ఉంటే పారవేసి శుభ్రంగా పోషకాహారనిల్వలను భద్రపరచుకోవాలన్నారు.ప్రతిరోజు గర్భిణులు,బాలింతలకు ప్రీస్కూల్ పిల్లలకు వండిన పోషకాహారం కేంద్రంలోనే అందించాలని కోరారు.ప్రతినెలా రెండుసార్లు అనగా ఒకటో తారీఖున , 16వ తారీఖున ఆరు నెలల నుండి మూడు సంవత్సరముల లోపు పిల్లలకు టేక్‌హోమ్ రేషన్‌గా గ్రుడ్లు ఇచ్చేటప్పుడు చెక్ చేసుకుని ఇవ్వాలన్నారు. పంపిణీ చేసిన తర్వాత లబ్ధిదారుల నుండి ఇచ్చిన పౌష్టికాహారం గుడ్‌క్వాలిటీగా ఉన్నాయని వారి నుండి అక్నోలాడ్జి మెంట్ తీసుకోవాలన్నారు.సెప్టెంబర్ 1 వ తేది నుండి 30 వ తారఖు వరకు పోషణ మాసం కార్యక్రమాలను నిర్వహించి ప్రజలలో మంచి ఆహారపు ఆరోగ్య అలవాట్లపై అవగాహన కల్పించాల్సిందిగా ఆదేశించారు.అంగన్వాడీ టీచర్ ఆయా తమ విధులలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సందర్భంగా 'అమ్మ కోసం ఒక చెట్టు' ను కంచల్‌తండా అంగన్వాడీ కేంద్రంలో నాటారు.ఈ సందర్భంగా. బొమ్మలరామారం మండలంలో కంచలతండా, నాయకుని తండా అంగన్‌వాడీకేంద్రాలను పరిశీలించి తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో భువనగిరి సీడీపీఓ శైలజ, సూపర్వైజర్లు నర్మద, ఊర్మిళ, జిల్లా పోషణ అభియాన్ కోఆర్డినేటర్ రజాక్, జిల్లా మిషన్ కోఆర్డినేటర్ హర్ష, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణంలో గత 30 సంవత్సరాల నుండి అలంకార్ రోడ్డులో చాయ్ హెూటల్ నడుపుతూన్న జెల్ల వెంకన్న మనవరాలు నాలుగున్నర నెలల ఆయుశ్రీ తలకు శస్త్ర చికిత్స కోసం జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి క్రపాకర్ పది వేలు ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు. ఈ మేరకు శనివారం స్థానిక తన నివాసంలో కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేసిన అనంతరం ఆయన మాట్లాడారు. నిరుపేద కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో తనవంతుగా ఆర్థిక సహాయం చేయడం జరిగిందని తెలిపారు. చిన్నారి శస్త్రచికిత్స కు డబ్బు ఎక్కువగా అవసరం వున్నదని కావున దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

బస్వాపురం ప్రాజెక్టు పూర్తి చేసి సాగునీరందించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భువనగిరి అర్బన్



యాదాద్రి భువనగిరి జిల్లాలోని 10 మండలాల్లో 1.88 లక్షల ఎకరాల భూమికి సాగునీరు అందించే బస్వాపురం రిజర్వాయర్‌ను తక్షణమే పూర్తి చేయాలని, నిర్వాసితులందరికీ వెంటనే డబ్బులు విడుదల చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక జిల్లాకేంద్రంలోని సుందరయ్య భవన్‌లో సీపీఐ(ఎం) భువనగిరి మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శి వర్గ సభ్యురాలు కొండమడుగు నాగమణి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీవ్ర వర్షాభావ, కరువు పీడిత ప్రాంతమైన యాదాద్రి భువనగిరి జిల్లాను సస్యశ్యామలం చేయడానికి గత పాలకులు 11.39 టీఎంసీల సామర్థ్యంతో నిర్మిస్తున్న బస్వాపురం రిజర్వాయర్ ఏండ్లు గడుస్తున్నా ఎందుకు పూర్తి చేయడం లేదని ప్రశ్నించారు. ప్రజలందరికీ సాగునీరు అందించడానికి తమ భూములను, ఊర్లను, ఆస్తులను సర్వం కోల్పోతూ ప్రాజెక్టుకు భూములు ఇచ్చిన నిర్వాసితులకు ఎందుకు పరిహారము చెల్లించి పునరవాసం కల్పించడం లేదని అన్నారు. ఒక తిమ్మాపురం గ్రామంలో 2230 ఎకరాల భూమికి 1760 ఎకరాల భూమి ముంపుకు గురవుతుంటే వారికి ఇవ్వాల్సిన రూ.162 కోట్లు ఎందుకు రైతులకు చెల్లించడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలకు పరిమితం కాకుండా నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించి, ప్రాజెక్టు నిర్మాణానికి సరిపడా బడ్జెట్‌ను విడుదలచేసి, పూర్తిచేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) మండలకార్యదర్శి దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శివర్గ సభ్యులు పల్లెర్ల అంజయ్య, ఏదునూరి మల్లేశం, కొండా అశోక్, మండల కమిటీ సభ్యులు సిలివేరి ఎల్లయ్య , పాండాల మైసయ్య, మోటెఎల్లయ్య, అబ్దుల్లాపురం వెంకటేష్, కొండాపురం యాదగిరి పాల్గొన్నారు.

భారీ వర్ష సూచన.. అప్రమత్తంగా ఉండాలి


- జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్

నవ తెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



వాతావరణ శాఖ జిల్లాకు ఆరెంజ్ అలెర్ట్ ప్రకటించిన నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. శనివారం విసి కాన్ఫరెన్స్ హాల్లో నుండి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బిఎస్‌లతతో కలిసి కలెక్టర్ వేబెక్స్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచన మేరకు రాబోయే మూడు రోజుల పాటు జిల్లాలో భారీ నుండి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరిక నేపథ్యంలో జిల్లాకి ఆరెంజ్ అలెర్ట్ ప్రకటించడం జరిగిందన్నారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

లోలెవల్ కల్వర్టులు, నీరు చేరిన రహదారులు దాటకుండా రక్షణ చర్యలు చేపట్టాలని లోలెవల్ బ్రిడ్జిలు కల్వర్ట్, కాజ్వేల నివేదికను అందజేయాలని రోడ్లు భవనాల శాఖ అధికారులకు సూచించారు. వైద్యశాఖ సిబ్బంది తమ పరిధిలోని వారంరోజులలోగా ప్రసవాలకు సిద్ధంగా ఉన్న గర్భిణులను గుర్తించి వారిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తీసుకొని వెళ్లాలని కలెక్టర్ ఆదేశించారు. రాబోయే రెండు,మూడు రోజులు చాలా కీలకమని అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లా, డివిజన్ స్థాయిలో అత్యవసర సమయాలలో వినియోగించుకునే విధంగా అగ్నిమాపక సిబ్బంది సిద్ధంగా ఉంచాలని అన్నారు. జిల్లా స్థాయిలో 24 గంటలు పనిచేయు విధముగా కంట్రోల్ రూం ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలు ఏదేని అత్యవసర సేవలకు 6281492368 కంట్రోల్ రూము నంబర్ కు కాల్ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వెబ్ ఎక్స్ వీడియో కాన్ఫరెన్స్ లో జెడ్పి సీఈవో అప్పారావు, డీఎఫ్ఓ సతీష్ కుమార్, ఆర్డీవోలు సూర్యనారాయణ ,శ్రీనివాసులు, డిఈఓ అశోక్, సిపిఓ నాయక్, డిటిడిఓ శంకర్, ఎస్సీ అభివృద్ధి అధికారి లత, డి సి ఓ పద్మ, డిఎంహెచ్వో కోటచలం, మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.



నాగార్జునసాగర్ జలాశయానికి భారీ వరద ప్రవాహం

- 26 గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటి విడుదల
- వర్షంలోనూ సాగర్ అందాలను తిలకించిన పర్యాటకులు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ రిజర్వాయర్‌కు వరద ఉధృక్తి కొనసాగుతుంది.శనివారం సాయంత్రానికి ఎగువ కృష్ణానది పరివాహక ప్రాంతాల నుండి శ్రీశైలం జలాశయంకు వరద ఉధృక్తి కొనసాగుతుండటంతో 10 గేట్లను ఎత్తి,జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ క్యూసెక్కుల వరద నీటిని దిగువనున్న నాగార్జునసాగర్ రిజర్వాయర్‌కు విడుదల చేస్తున్నారు.దీనితో నాగార్జునసాగర్ డ్యామ్ 26క్రష్ట్ గేట్లను ఎత్తి వరద నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.20గేట్లను 10 అడుగులు,6గేట్లను 5 అడుగుల మేర ఎత్తి 3,87,653 క్యూసెక్కుల వరద నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.ఎగువ నుండి వచ్చిన నీటిని వచ్చినట్లు ఎన్ఎస్పీ అధికారులు దిగువకు విడుదల చేస్తున్నారు.

నాగార్జునసాగర్ డ్యామ్ సమాచారం

నాగార్జునసాగర్ డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 588.90 అడుగులవద్ద నీరు నిల్వవుంది.డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 308.7614 టీఎంసీల నీరు నిల్వ ఉంది.జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 29,313 క్యూసెక్కుల నీటిని,కుడి కాలువ ద్వారా 5496 క్యూసెక్కుల నీటిని,ఎడమ కాల్వద్వారా 6634 క్యూసెక్కుల నీటిని,ఎస్.ఎల్.బి.సి ద్వారా 1800 క్యూసెక్కుల నీటిని,లోలేవల్ కెనాల్ ద్వారా 600 క్యూసెక్కుల నీటిని రిజర్వాయర్ నుండి మొత్తం 3,87,653 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

వర్షంలోనూ సాగర్ అందాలను తిలకించిన పర్యాటకులు

కృష్ణానది బిరాబిరా మంటూ పరిగెడుతూ సందడి చేస్తున్న దృశ్యాలను తికకించేందుకు పర్యాటకులు ఆసక్తి చూపారు.రెండు రోజులుగా నాగార్జున సాగర్ లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాన్ని సైతం లెక్క చేయకుండా నాగార్జునసాగర్ జలాశయం 26 క్రష్ట్ గేట్ల నుంచి జాలువారే పాలలాంటి నురగ వలే కృష్ణమ్మ పరవళ్లను చూసేందుకు పర్యాటకులు హాజరయ్యారు. దీంతో నాగార్జునసాగర్ లో పర్యాటకుల సందడి వాతావణరం నెలకొన్నది.నాగార్జునసాగర్ హిల్‌కాలనీ లాంచీ స్టేషన్,డ్యామ్,జలవిద్యుత్ కేంద్రం,కొత్తవంతెన,పాతవంతెన వద్ద పర్యటకుల సందడి నెలకొంది.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిలిచిన వర్షపు నీరు

- రోగులు, సిబ్బందికి తప్పని తిప్పలు
- వెంటనే సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్

నవతెలంగాణ నల్గొండ కలెక్టరేట్



నల్లగొండ జిల్లా కేంద్రంలోని పానగల్ అర్బన్ హెల్త్ సెంటర్ వరద నీటితో నిండిపోయింది. శుక్రవారం రాత్రి నుండి కురుస్తున్న వర్షానికి ఆస్పత్రిలోకి నీరు చేరింది. దీంతో వైద్యులు, వైద్య సిబ్బంది, రోగులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. వర్షపు నీరుతో పాటు, మురుగునీరు కూడా ఆస్పత్రిలోకి చేరడంతో దుర్గంధం వెదజల్లుతోంది. చిన్నపాటి వర్షానికి ఇలా జరిగితే భవిష్యత్లో భారీ వర్షం కురిస్తే పరిస్థితి ఏంటని వైద్యులు, ఆస్పత్రికి వచ్చే రోగులు ప్రశ్నిస్తున్నారు. గత 25 సంవత్సరాల నుండి పీహెచ్సీ నడుస్తూ ఉందని చుట్టుపక్కల 10 గ్రామాలు, నల్లగొండ పట్టణంలోని 15 వార్డుల నుండి సుమారు 70 నుంచి 80 వేల మంది జనాభాకు వైద్య సేవలు అందిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారుల దృష్టికి అనేకమార్లు తీసుకువెళ్లిన సమస్యను పరిష్కారం చేయలేదని ఆవేదన చెందుతున్నారు. వర్షం వచ్చిన తెల్లారి దీనిని శుభ్రం చేయడానికి ఎవరూ రారని బోరు తెప్పించి తామే శుభ్రం చేయించుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఎంతోమంది ప్రజలకు వైద్య సేవలను అందించే ఆసుపత్రి ఇలా ఉండడం దురదృష్టకరమని పేర్కొంటున్నారు. అసలే వ్యాధుల కాలం బయట సర్వీస్ చేయడం ఏమో కానీ తాము కూడా అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నల్లగొండ పట్టణం డ్రైనేజీ లోని వ్యర్థాలు అన్ని ఆసుపత్రిలోకి వచ్చి చేరుతున్నాయని,మోకాళి లోతు నిలిచిపోయిన వర్షపు నీటితో ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు వెంటనే స్పందించి ఆస్పత్రి ఆవరణలో నిలిచిపోయిన వర్షపు నీటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలా జరగకుండా చర్యలు చేపట్టాలని నల్లగొండ పట్టణ ప్రజలు, వైద్య సిబ్బంది కోరుతున్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం : డీఈఓ అశోక్

నవతెలంగాణ-సూర్యాపేట

రక్తదానం చేయడం వల్ల మరొకరికి ప్రాణ దానం చేయడంతో సమానమని జిల్లా విద్యా శాఖ అధికారి కె. అశోక్ అన్నారు. డెంగీ జ్వరం పీడితుల సహాయార్థం డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ప్రభుత్వ జనరల్ హాస్పిటల్లో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని మెడికల్ సూపరింటెండెంట్ శ్రీకాంత్ భట్ తో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. డిటిఎఫ్ ఉపాధ్యాయులు పాఠశాలలో వృత్తి నిబద్ధతో పనిచేస్తూనే సామాజిక సేవాకార్యక్రమాల్లో సైతం భాగస్వామ్యం కావడం అభినందనీయమని అన్నారు. మెడికల్ సూపరింటెండెంట్ శ్రీకాంత్ భట్ మాట్లాడుతూ రక్త దానంపై సమాజంలో అనేక అపోహలు ఉన్నాయని ఆ అపోహలను తొలగించి రక్తదానానికి ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రేపాక లింగయ్య మాట్లాడుతూ అదనపు కలెక్టర్ బి. ఎస్ లత సూచన మేరకు ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించామని,ఇక ముందు కూడా ప్రతి సంవత్సరం కొనసాగించడానికి కృషి చేస్తాం అన్నారు. శిబిరం ఏర్పాటుకు సహకరించిన మెడికల్ ఆఫీసర్ రాకేష్, ఆర్ఎంఓ ప్రశాంతి , సంధ్య లకు కృత్నతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రంగారెడ్డి , సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్ న్యాయవాది లింగంపల్లి భద్రయ్య, చామకూరి నర్సయ్య, ఎలక్ట్రికల్ ఏఈ రావులకొల్లు శ్రీనివాస్, డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. వి. రావ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎం. దశరథ రామారావు,కె. యోగానంద్, చకిలం కవిత, జిల్లా ఉపాధ్యక్షులు జి. ఆనందభాస్కర్, జె. రమణ, జిల్లా కార్యదర్శులు జి. వెంకటేశ్వర్లు, బి. క్రాంతికుమార్, సి. హెచ్. యాదగిరి, షేక్ ఉమర్ పాల్గొన్నారు.

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఎడతెరిపి లేకుండా వర్షం జోరుగా కురుస్తుంది. దీంతో రోడ్లు కాలువలు సంద్రంలా మారాయి. మండల పరిధిలోని రామలక్ష్మీపురం బైక్యాతండా వెళ్లే రహదారి పై కాలువ జోరుగా పొంగిపొర్లుతుంది. దీంతో వాహనదారులు అనేక ఇబ్బందులు పడ్డారు. కోదాడ పెద్ద చెరువు అలుగు పార్లడంతో అనంతగిరి మండలం వైపు వెళ్లే వాహనదారులు అనేక ఇబ్బందులు పడ్డారు. అధికారులు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చర్యలు తీసుకుంటున్నారు.

కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల

మండలంలోని ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యదర్శిలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో సోమ చందర్ రెడ్డి తెలిపారు. జిల్లా కలెక్టర్ వెబ్ ఎక్స్ మీటింగ్ ఆదేశానుసరము అందరు పంచాయతి కార్యదర్శులకు గ్రామ పంచాయతీలలో పెద్ద వర్షం కురుస్తున్నందున అందరు పంచాయతీ కార్యదర్శులు హెడ్క్వాటర్ లో ఉండి పారిశుద్ధ్య పనులు గుంతలు ఏర్పడి వాటర్ స్టాక్ అయినచోట నీళ్లు బయటకు వెళ్ళే విధంగా చూడాలన్నారు. మురికి కాలువలలో నీళ్లు నిలవకుండా చూడాలని, గ్రామాలలో శిథిలావస్థకు చేరిన ఇండ్లలో ప్రజలు నివసించకుండా చూసి వారిని పునరావాస కేంద్రాలకు తరలించాలని, భారీ వర్షాలు వస్తున్నందున ప్రజలు అత్యవసరం అయితే తప్ప ప్రజలు ఎవరు బయటకు రావద్దని తెలియజేశారు. ఇనుప కరెంట్ పోళ్లను ముట్టుకోకుండా జాగ్రత్త వహించాలని మరియు చేపల వేటకు గాని చెరువులు మరియు కాలువలలో ఈతకు పోవడం గాని చేయకూడదని గ్రామంలో టాంటాం వేయించాలన్నారు. ఎప్పటికప్పుడు శానిటేషన్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: తహసీల్దార్

నవతెలంగాణ-అర్వపల్లి

జిల్లాలో భారీ నుండి అతి వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున మండల కేంద్రంలోని ప్రజలందరూ అప్రమంతంగా ఉండాలని తహశీల్దార్ జె శ్రీనివాస్‌లు అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల ప్రజల అప్రమత్తంగా ఉండాలని భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజల సహాయార్థం తహశీల్దారు కార్యాలయంలో లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. వర్షాల వల్ల ఎలాంటి ఇబ్బందులు ఎదురైన వారు ఫోన్ నెంబర్లు 9493835048, 8099044324, 9963989319 లకు సంప్రదించాలని తెలిపారు.

డిండి ఆయకట్టు పరిధిలోని పంటలకు పూర్తి స్థాయిలో నీరందిస్తాం

నవతెలంగాణ-దేవరకొండ

డిండి ప్రాజెక్టు కింద సాగవుతున్న పంటలకు ప్రతి ఎకరానికి పంట కాలం పూర్తయ్యే వరకు సాగునీటిని అందిస్తామని, రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ తెలిపారు.డిండి ప్రాజెక్టులో నీటి మట్టం తగ్గిన విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.తక్షణమే స్పందించి కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా డిండి ప్రాజెక్టును పూర్తి స్థాయిలో నింపి పంటలు ఎండిపోకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

మూడు రోజుల పాటు భారీ వర్ష సూచన

నవతెలంగాణ-మిర్యాలగూడ

రానున్న మూడురోజుల పాటు భారీవర్షాలు కురుస్తాయన్న వాతావరణశాఖ సూచన మేరకు మిర్యాలగూడ ఆర్డీవో కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని ఆర్డీవో శ్రీనివాసరావు పేర్కొన్నారు.శనివారం మండల పరిధిలో వర్షాభావ ప్రాంతాలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. శని, అది, సోమవారాల్లో అధిక వర్ష సూచన మేరకు డివిజన్ పరిధిలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.వరద ముంపు గురయ్యే ప్రాంత వాసులు ఎత్తయిన ప్రాంతాలకు చేరుకోవాలని కోరారు.అత్యవసర సహాయ చర్యల కోసం రెవెన్యూ డివిజనల్ కార్యాలయములో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, ఉదయం 6గంటల నుంచి సాయంత్రం 6 గంటలవరకు సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు.వరద ఉధృతి,ముంపు తీవ్రత, కాల్వకట్టలు దెబ్బతిన్నట్టయితే 8689295001 సమాచారం అందించాలని ఆర్డీవో కోరారు.ఆయన వెంట తహసీల్దార్ హరిబాబు ఉన్నారు.

ప్రజలు అత్యవసరమైతే తప్ప బయట తిరగకూడదు

నవతెలంగాణ-మర్రిగూడ

జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ సూచనల ప్రకారం మరో రెండు రోజులు విస్తారంగా వర్షాలు ఉన్న సందర్భంగా మండల ప్రజలు అత్యవసరమైతే తప్ప బయట తిరగకూడదని ఎంపీడీవో మున్నయ్య శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు.అదేవిధంగా మండలంలో ఎక్కడైనా కూలిపోయే స్థితిలో ఇండ్లు ఉన్నట్లయితే ఆ ఇళ్లను ఖాళీ చేసి దగ్గర లోని ప్రభుత్వ పాఠశాలలు,ప్రభుత్వ భవనాలలోకి వెళ్లి ఉండాలని తెలియజేశారు.కరెంటు స్తంభాలు,ట్రాన్స్‌ఫార్మర్స్ దగ్గరకు వెళ్లకుండా మనుషులకు,జంతువులకు ప్రాణనష్టం జరగకుండా తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు.

క్రైస్తవ ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయండి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

క్రైస్తవులు ఎదుర్కొంటున్న సమస్యల విశ్లేషించి పరిష్కరించుకునేందుకుగాను పట్టణంలోని హౌజింగ్‌బోర్డులో ఈనెల 2న నిర్వహించే క్రైస్తవ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ మిర్యాలగూడ అధ్యక్షుడు ముండ్లగిరి కాంతయ్య, ప్రధాన కార్యదర్శి సీహెచ్ విద్యాసాగర్‌లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమ్మేళనానికి తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ కె.దీపక్‌జాన్ హాజరవుతున్నందున నియోజకవర్గంలోని క్రైస్తవులందరు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

కంట్రోలర్ రూమ్‌లో ఫిర్యాదు చేయండి

- కమిషనర్ బాలయ్య

నవతెలంగాణ-నకిరేకల్

భారీ వర్షాల కారణంగా ఎవరికీ ఏ విధమైన సహాయం కావాలన్నా కంట్రోలర్ రూమ్‌లో ఫిర్యాదు చేయాలని నకిరేకల్ మున్సిపల్ కమిషనర్ బాలయ్య కోరారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నకిరేకల్ మున్సిపాలిటీ కార్యాలయంలో కంట్రోలర్ రూమ్ ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. లోతట్టు ప్రాంతాలలో ఎలాంటి ఇబ్బందులు జరిగినా, ఇండ్లలోకి నీరు వచ్చినా, పాత ఇండ్లు కూలిపోయే పరిస్థితిలో ఉన్న కంట్రోలర్ రూమ్ లో ఉన్న 799 5552976 నెంబర్ కు ఫిర్యా దు చేయాలన్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా కంట్రోల్ రూమ్ లో మునిసిపల్ సిబ్బంది అందుబాటులో ఉంటుందని తెలిపారు.

డీటీఎఫ్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ డీటీఎఫ్ సర్వసభ్య సమావేశం శనివారం జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పి గోపాల్, ఉపాధ్యక్షులుగా సిహెచ్ వెంకటయ్య, ఆర్. వెంకటరమణ, ప్రధాన కార్యదర్శిగా ఈ. జగతి, కార్యదర్శులుగా ఎం నాగరాజు, పి జ్యోతి, జిల్లా కౌన్సిలర్ గా ఎం. నాగయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

జయమ్మ మృతి పట్ల ఎమ్మెల్యే సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డుకు చెందిన పబ్బతి జయమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. శనివారం ఆమె మృతదేహానికి ఎమ్మెల్యే వేముల వీరేశం పూలమాల వేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి, ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

చండూరులో వర్షం

నవతెలంగాణ-చండూరు

స్థానిక మున్సిపల్ కేంద్రంలో శనివారం ఉదయం నుండి మొదలుకొని రాత్రి వరకు భారీ వర్షం కురిసింది. దీంతో పట్టణమంతా రోడ్లు నీటిమయంతో ఉండిపోయాయి. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు, స్థానిక జెడ్పిటిఎస్ హైస్కూల్ ఆవరణం, ముందు జలమయం అయ్యాయి. దీంతో ప్రణీకులకు రాకపోకలు చేయడానికి ఇబ్బందులు పడ్డారు. పత్తి చేలకు నీరు అందడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వర్షం కారణంగా ప్రవేట్ విద్యా సంస్థలు స్వచ్ఛందంగా మధ్యాహ్నం సెలవు ఇచ్చారు.

కాంగ్రెస్,బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌నాయకులపై కూతలు మానుకోవాలి

నవతెలంగాణ-మర్రిగూడ

బీఆర్ఎస్‌పై కాంగ్రెస్, బీజేపీల విష ప్రచారాలకు తెరతీస్తున్న వైనం యావత్ తెలంగాణ సమాజం చీదరించుకుంటుందని ఆపార్టీ సీనియర్ నాయకులు బచ్చు రామకృష్ణ అన్నారు.శనివారం మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత కాంగ్రెస్,బీజేపీ ప్రభుత్వాలు తెలంగాణపై జరిపిన విధ్వంస,వివక్ష కారణంగానే బీఆర్ఎస్ పుట్టిందన్నారు.ఎన్నో త్యాగాల పునాదులపై నిర్మించబడ్డదే బిఆర్ఎస్ పార్టీ అని అలాంటి పార్టీ చిత్తశుద్ధి ఏమిటో తెలంగాణ సమాజానికి బాగా తెలుసునన్నారు.రాష్ట్ర ప్రయోజనాల కోసమే పుట్టిన పార్టీ బిఆర్ఎస్ అని ఏ పార్టీలో కలవబోదని అని అన్నారు. అలాంటిదే జరిగితే సీఎం రేవంత రెడ్డి ఓటుకు నోటు కేసులో ఇప్పటికే జైలుకు వెళ్లేవారన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ, సీఎం రేవంత్‌రెడ్డి చీకటి సంబంధాలు ఏంటో సమాజాన్ని తెలుసని గుర్తు చేశారు.కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌పై చౌకబారు ఆరోపణలు చేస్తుంటే హాస్యాస్పదంగా ఉందని అన్నారు.బీజేపీ నాయకులు కూడా బీఆర్ఎస్ కాంగ్రెస్‌లో కలుస్తుందనడం సమంజసం కాదన్నారు.ఒకవేళ కలిసేదే ఉంటే పార్లమెంట్ ఎన్నికల్లోనే కలిసేదన్నారు.అదే గనుక జరిగితే బిజెపికి తెలంగాణలో ఒక్క సీటు కూడా రాకుండా ఉండేదని అన్నారు. లిక్కర్ స్కామ్ కేసులో కాంగ్రెస్,బిజెపి నాయకులు ఎమ్మెల్సీ కవితపై ఎన్ని ఆరోపణ చేసిన కేసులో ఎలాంటి ఆధారాలు లేవని సుప్రీంకోర్టు కవితకు బెయిల్ మంజూరు చేసిందన్నారు.కవిత బెయిల్ పైన కూడ కాంగ్రెస్, బిజెపి నాయకులు ఆరోపణలు చేయడం మంచిది కాదని పేర్కొన్నారు. ప్రజలు ప్రతిదీ గమనిస్తున్నారని సరైన సమయంలో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు రామిడి వెంకటరమణారెడ్డి,రైతువిభాగం మండల అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి,కొన్రెడ్డి యాదయ్య,రాపోలు యాదగిరి,కొండాపురం నరేష్,గౌస్ తదితరులు ఉన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-దేవరకొండ

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దేవరకొండ ఆర్డీఓ శ్రీరాములు శనివారం సూచించారు. దేవరకొండ డివిజన్‌లోని మండలాల రెవెన్యూ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అవసరమైనచోట సహాయ సహకారాలు అందించాలని సూచించారు. మరో రెండు రోజులపాటు వర్షాలు కురియనున్న దృష్ట్యా దేవరకొండ డివిజన్ పరిదిలోని అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. మట్టిమిద్దెలు, కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్న ఇండ్లలో ఎవరు నివాసం ఉండకూడదన్నారు.డివిజన్ పరిధిలోని మున్సిపల్ మండల స్థాయి అధికారులకు సమాచారం తెలియజేస్తే అవసరమైన వసతి కల్పిస్తారన్నారు.అక్కంపల్లి, నాగార్జునసాగర్ బ్యాక్‌వాటర్ ప్రాంతాల ప్రజలు నీటిలోకి వెళ్లొద్దని మరియు పశువులను నీటిలోకి తీసుకెళ్లొద్దు అన్నారు.ఈత కొట్టేందుకు యువత ప్రాజెక్టుల వద్ద నీటిలోకి వెళ్లొద్దని, మత్స్యకారులు చేపలు పట్టేందుకు వెళ్లకూడదన్నారు. పిల్లలు, పెద్దలు నీటి ప్రాంతాల వద్ద సెల్ఫీలు దిగేవారు అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షం కారణంగా విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లకు షార్ట్ సర్క్యూట్ వచ్చేందుకు అవకాశం ఉన్నందున వాటికి దూరంగా ఉండాలన్నారు. దేవరకొండ డివిజన్‌లో ప్రజలకు ఏమైనా అత్యవసర సహాయం అవసరం వున్నచో సహాయక చర్యలను చేపట్టేందుకు రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో 24 గంటలు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

డ్రయినేజీ కాలువలలో పూడిక తొలగింపు

నవతెలంగాణ నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డ్ విద్యానగర్‌లో వర్షపు నీరు ఇళ్లలోకి రాకుండా డ్రెయినేజీ కాలువలలో పేరుకుపోయిన చెత్తను కంప చెట్లను శనివారం జెసిబి సాయంతో తొలగించారు. కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

దేవి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి హాజరైన బుసిరెడ్డి

నవతెలంగాణ-పెద్దవూర

నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం, మాడ్గులపల్లి మండలం,గజలాపురం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గా దేవి విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి గ్రామపెద్దల ఆహ్వానం మేరకు శనివారం బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్ పాండురంగారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తిరుమలగిరిసాగర్ మండలం మాజీ వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్ రెడ్డి, నెల్లికల్లు మాజీ సర్పంచ్ జనార్దన్‌రెడ్డి, బాబుసాయిపేట మాజీ సర్పంచ్ కలగాని శ్రావణ్‌కుమార్, మాజీ ఎంపీపీ తిరుమలనాధ గుడి మాజీ చైర్మెన్ బుర్రి రామిరెడ్డి, మాజీ కోఆపరేటివ్ నాగెండ్ల కృష్ణారెడ్డి,బుసిరెడ్డి మట్టారెడ్డి,వెంకన్న యాదవ్,అబ్దుల్ కరీం,నితిన్, వంగాల భాస్కర్‌రెడ్డి, తేరాఅఖిల్‌రెడ్డి,గజలా పురం గ్రామపెద్దలు యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బోనాల పండుగ

నవతెలంగాణ-నాంపల్లి

మండల కేంద్రంలో శనివారం మాల, రజకులు బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలను ఎత్తుకొని ముత్యాలమ్మకు నైవేద్యాలు సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో నాంపల్లి మాజీ ఎంపీటీసీ, బీఆర్ఎసమండల మహిళా అధ్యక్షురాలు కోరే ప్రమీల మురళి, తెలంగాణ అమరవీరుల ఆశయాల సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షులు కోరే సాయిరాం, నాంపల్లి శ్రీనివాస్ నాంపల్లి చంద్రమౌళి, నాంపల్లి మారయ్య, నాంపల్లి రాములు, నాంపల్లి సంజీవ, నాంపల్లి గిరిబాబు, నాంపల్లి సత్తయ్య, సైదులు, వెంకటయ్య రవి, ఆంజనేయులు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రుణ మాఫీ వర్తించని వారికీ మాఫీ యాప్‌లో నమోదు

నవతెలంగాణ-పెద్దవూర

రుణమాఫీ వర్తించని రైతులకు శనివారం మండలంలోని వెల్మగూడెంలో మండల వ్యవసాయాధికారి సందీప్ ఆధ్వర్యంలో వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్ర స్తాయిలో గ్రామాలకువెళ్లి రైతులవద్దనుంచి సమాచారం తెలుసుకొని రుణమాఫీ యాప్‌లో నమోదు చేస్తున్నారు. ఈసందర్భంగా ఏఓ సందీప్ మాట్లాడుతూ బ్యాంకులు, వ్యవసాయ సహకార బ్యాంకుల ద్వారా పంటల పెట్టుబడికోసం రుణాలు పొందిన రైతులకు ఇప్పటివరకూ మూడు విడతలుగా రూ.2 లక్షల వరకూ ప్రభుత్వం రుణాలు మాఫీ చేసిందని తెలిపారు.రూ.2 లక్షల వరకు రుణం ఉన్న రైతులకు రుణమాఫీ ప్రక్రియను ప్రారంభించిందన్నారు. రూ.2లక్షలకు పైన ఎంత రుణం ఉంటే అంత మొత్తన్ని రైతులు బ్యాంకు ఖాతాలకు చెల్లించాల్సి ఉంటుందన్నారు. అందులో భాగంగానే రుణ మాఫీయాప్ ఈ యాప్‌ను మండలం వ్యవసాయ విస్తరణాధికారులు ఆయా గ్రామాల్లో రుణమాఫీ వర్తించని వారి ఇండ్లకు వెళ్లి క్షేత్రస్థాయి సమాచారం తెలుసుకొని యాప్‌లో నమోదు చేస్తున్నారని తెలిపారు.నమోదు అనంతరం రైతుల నుంచి ధ్రువీకరణపత్రం తీసుకోవాలని, స్థానిక పంచాయతీ కార్యదర్శి సంతకం తీసుకోవాలని తెలిపారు.

త్వరితగతిన కుటుంబ సభ్యుల నిర్ధారణ చేయండి

నవతెలంగాణ-నకిరేకల్

మండల పరిధిలో రైతురుణాలు మాఫీ కానీ కుటుంబాల సభ్యుల నిర్ధారణ త్వరితగతిన చేయాలని డీఏవో పాల్వాయి శ్రవణ్ కుమార్ ఆదేశించారు. శనివారం నకిరేకల్ మండల వ్యవసాయ అధికారి కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి కుటుంబ సభ్యుల నిర్ధారణ జరుగుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. డిసెంబర్ 12, 2018 నుండి డిసెంబర్ 9, 2023 వరకు పంట రుణాలు తీసుకున్న రైతుల వద్ద నుండి కూడా దరఖాస్తులు స్వీకరించాలని ఈ సందర్భంగా సూచించారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ జానీ మియా, ఏఈవోలు లింగయ్య, హిదయతుల, బి టి యం విక్రమ్ ఉన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మున్సిపల్ కార్యాలయంలో శనివారం భారీ వర్షాల నేపథ్యంలో అధికారులతో నిర్వహించిన అత్యవసర సమావేశంలో చిట్యాల మున్సిపల్ కమిషనర్ వీరేందర్ మాట్లాడుతూ రానున్న మూడు రోజులు భారీ వర్ష సూచన ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. శిథిలావస్థలో ఉన్నటువంటి ఇండ్లను గుర్తించి అటువంటి ఇండ్లలో ఉన్నటువంటి ప్రజలను వేరే చోటికి తరలించాలని అధికారులను ఆదేశించారు. మురికి కాలువలు నిండి బయటకు ప్రవహించకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యుత్ స్తంభాలను తాకవద్దని, అవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని కోరారు. భారీ వర్షాల నేపథ్యంలో డిజాస్టర్ మేనేజ్మెంట్ టీంను ఏర్పాటు చేయడం జరిగిందని ఏదైనా సమస్యలు ఉంటే 9908518175 కంట్రోల్ రూమ్ నెంబర్‌కి కాల్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రేపు సీపీఐ(ఎం) జిల్లా ప్లీనరీ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

బృందావన గార్డెన్ ఫంక్షన్ హాల్ నందిపాడు మిర్యాలగూడలో సెప్టెంబర్ 2 సోమవారం ఉదయం 10 గంటలకు సీపీఐ(ఎం) జిల్లా ప్లీనరీ సమావేశం జరుగుతుందని ఆ పార్టీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు పేర్కొన్నారు. మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ప్లీనరీ సమావేశానికి పార్టీ శాఖా కార్యదర్శులు, మండల కమిటీ సభ్యులు,మండల కార్యదర్శిలు తప్పకుండా హాజరై జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు. సభ్యులు సకాలంలో హాజరు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి పార్టీ మండల కమిటీ సభ్యులు దండు రవి పాల్గొన్నారు.

‘ఓయూ ప్రొఫెసర్‌కు పదవి విరమణ శుభాకాంక్షలు’

నవతెలంగాణ-తిరుమలగిరి

ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తంకి శనివారం తిరుమలగిరి మున్సిపల్ చైర్మన్ శాగంటి అనసూయ రాములు పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటికాల పురుషోత్తం కేసీఆర్ తో పాటు తెలంగాణ రాష్ట్ర సమితి వ్యవస్థాపకుల్లో కీలకమైన నేత అన్నారు. 1969 లో పోరాటం సద్దుమణిగాక తెలంగాణ రాష్ట్ర సాధనకై తిరిగి రాజకీయ పార్టీ ఆవశ్యకత గుర్తించిన అనంతరం ముగ్గురు తో మొదలైన కార్యాచరణలో ఇటికాల పురుషోత్తం ముఖ్యులు అన్నారు. పార్టీ నిర్మాణంలో వీరి కృషి అద్వితీయమన్నారు.

నూతన షాపింగ్ మాల్ ప్రారంభోత్సవం

నవతెలంగాణ-అర్వపల్లి

మండల కేంద్రంలో ప్రజలకు అవసరాల రీత్యా నూతన షాపింగ్‌మాల్‌ను ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని తుంగతుర్తి నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు లివేల్పుల రమేష్ గ్రామ శాఖ అధ్యక్షులు మేకల రాంబాబు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఉపసర్పంచ్ పులిచార్ల ప్రభాకర్‌లి, పులిచర్లా యోగి, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కుంభం సతీష్, శంకర్, వినయ్, గణేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

అమ్మ కోసం ఒక చెట్టు

నవతెలంగాణ-తిరుమలగిరి

అమ్మ కోసం ఒక చెట్టు కార్యక్రమంలో భాగంగా శనివారం అనంతారం అంగన్వాడీ కేంద్రం-1లో మొక్క నాటడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ కందుకూరు మంగమ్మ మాట్లాడుతూ అమ్మ అంటే ఎంత ఇష్టమో అంతే ప్రేమ తోటి చెట్టును పెంచాలని కోరారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

బీజేపీ జెండా దిమ్మ ఆవిష్కరణ

నవతెలంగాణ -చిట్యాల

చిట్యాల మండలంలోని బొంగోని చెరువు గ్రామంలో శనివారం బిజెపి పార్టీ దిమ్మెజెండాను జిల్లా పార్టీ అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలలో పార్టీ ని గెలిపించాలని, పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అధిక సంఖ్యలో సభ్యులను పార్టీలో చేర్పించాలి అన్నారు . ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు రూపని లింగస్వామి స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం

నవతెలంగాన-చిట్యాల

చిట్యాల పట్టణ కేంద్రంలోని గ్రీన్‌గ్రోవ్ పాఠశాలలో హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సహకారంతో వాసవి కంటి ఆసుపత్రి వారు విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కంటి వైద్య నిపుణులు కంటి సమస్యలు రాకుండా ఉండాలంటే ఎటువంటి చర్యలు తీసుకోవాలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం హిందుస్థాన్ స్కౌట్ అండ్ గైడ్స్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాలుగా స్కౌట్స్ ట్రైనింగ్ తీసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి, పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి, ఏఓ పోల గోవర్ధన్ వ్యాయామ ఉపాధ్యాయుడు రాము, వాసవి కంటి ఆసుపత్రి డాక్టర్ కయుముద్దీన్ ,,హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ స్టేట్ సెక్రటరీ కడప సజిత్ కుమార్ నాయుడు, వైస్ ప్రెసిడెంట్ ఆర్ వి ఎల్ ఎన్ ప్రసాద్, డిస్టిక్ ఆర్గనైజర్ బి తిరుమలేష్, స్కౌట్ మాస్టర్లు, అభినవ్ కుమార్ నందకిషోర్, రామ్ కిరణ్, వాసు, సిద్దార్థ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వినాయక విగ్రహాలు ఏర్పాటుకు అనుమతి తీసుకోవాలి



నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేయదల్చుకున్న వారందరూ కచ్చితంగా పోలీస్ స్టేషన్లో ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకొని పర్మిషన్ తీసుకోవాలని ఎస్ఐ నరేష్ తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్లో మండల పరిధిలోని పలు గ్రామాల పెద్ద మనుషులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ సెప్టెంబర్ ఏడో తారీఖున జరిగే వినాయక చవితి పండుగకు గ్రామాలలో విగ్రహాల ఏర్పాటు చేయదలచిన వారందరూ ఒక్క అడుగు బొమ్మ మొదలుకొని ఆపై బొమ్మలు పెట్టే వారందరూ ముందస్తుగా పోలీస్ స్టేషన్లో దరఖాస్తు చేసుకొని కమిటీ పేరు, మేనేజ్మెంట్ చేసే వారి పేరు ఆన్ లైన్ లో నమోదు చేసుకొని మైక్ పర్మిషన్, ఎలక్ట్రిసిటీ పర్మిషన్ తీసుకోనీ పోలీసు వారికి సహకరించాలని తెలిపారు. అలాగే పండగ మొదటి రోజు నుండి అన్ని గ్రామాలు విజిట్ చేయడం జరుగుతుందని పర్మిషన్ తీసుకోకుండా విగ్రహాలు ఏర్పాటు చేసిన

రాష్ట్రీయ పోషణ మాసాన్ని విజయవంతం చేయాలి

- ఐసీడీఎస్ పీడీ సక్కుబాయి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్గొండ జిల్లా కేంద్ర పరిధిలోని అన్ని ప్రాజెక్ట్‌ల పరిధిలో నేటి నుండి సెప్టెంబర్ 30 వరకు నిర్వహించనున్న రాష్ట్రీయ పోషణ మాసంను విజయవంతం చేయాలని జిల్లా సంక్షేమ అధికారి సక్కుబాయి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పోషణ మాసం కార్యక్రమాలు నిర్దేశించబడిన షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని సూచించారు. పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా, మొదటి వారంలో రక్తహీనత అనే అంశం ఆధారంగా, పిల్లల కోసం రక్త హీనత శిబిరాలను ఏర్పాటు చేయాలని, యుక్త వయస్సులో ఉన్న కిశోర బాలికలకు రక్త హీనత శిబిరాలను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆరోగ్య, విద్యా, మహిళా, శిశు సంక్షేమ శాఖల సమన్వయంతో నిర్వహించాలని తెలిపారు. రెండవ వారంలో, భాగంగా, గ్రోత్ మానిటరింగ్ ప్రధాన అంశంగా, పెరుగుదల పర్యవేక్షణ నిర్వహించి,అతి తీవ్ర లోప పోషణ(ఎస్ ఏ ఎం),తీవ్ర లోప పోషణ పిల్లల పర్యవేక్షణ, అదేవిధంగా 3 వ వారంలో అనుబంధ ఆహారం ముఖ్యమైన అంశంగా 6 నెలల లోపు పిల్లలకు తల్లిపాలు ఇవ్వాలని, 6 నెలల తర్వాత అనుబంధ పోషకాహారం కొనసాగింపు కార్యక్రమంపై అవగాహన కల్పించాలని, తల్లిపాల ప్రాముఖ్యత అవగాహన కుటుంబాలలో కలిగించాలని పేర్కొన్నారు. అదేవిధంగా 4వ వారంలో పోషన్ భీ పడాయి భీ ముఖ్యమైన అంశంగా పిల్లల కు పోషణ తో పాటు, విద్య ప్రాముఖ్యత పై అవగాహన కల్పించాలని, అంగన్వాడీ కేంద్రాలలో ప్రీ స్కూల్ విద్య (ఈసీసీఈ) ను,లెర్నింగ్ కార్నర్ లను ప్రోత్సహించాలని, అదేవిధంగా 5వ వారంలో గుర్తించిన వివరాలను మెరుగైన సాంకేతికత కోసం, ఎన్ హెచ్ టి ఎస్ పోషన్ ట్రాకర్ యాప్ లలో పొందు పరచాలని, అదేవిధంగా పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా పతిజ్ఞ నిర్వహించి, అన్ని అంగన్వాడీ కేంద్రాలలో మొక్కలు నాటించాలని,స్థానికంగా దొరికే ఆహార పదార్థాల తో పౌష్టికాహారాన్ని తయారుచేసుకొనే పద్ధతులు తెలియపరచాలని, పౌష్టికాహారం ప్రాముఖ్యతను తెలిపేందుకు పాఠశాలలో, కళాశాలలో సెమినార్‌లు వర్క్ షాప్‌లు నిర్వహించాలని సూచించారు. నెల రోజుల షెడ్యూల్ ప్రకారం నిర్వహించి పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించి విజయవంతం చేయాలని ఐసిడిఎస్ అధికారులు, సిబ్బందికి సూచించారు.

3న శౌర్య యాత్ర ప్రారంభం

నవతెలంగాణ-చిట్యాల

వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవాల సందర్భంగా సెప్టెంబర్ 3వ తేదీన గుండ్రాంపల్లిలో శౌర్యయాత్ర ప్రారంభించనున్నట్లు సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్‌లు తెలిపారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో అమరవీరుల స్థూపం వద్ద శనివారం శౌర్య యాత్ర కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాంసేనల, నిరంకుశ దాడులు, రజాకారుల దోపిడీ ,ఆకృత్యాలు, నెహ్రూ సైన్యాల అరాచకాలు, వాటిని ఎదిరించి, మట్టి కల్పించిన వీర గాథల్ని, వాటికి సాక్షంగా నిలిచి ఎదురుతిరిగిన గుండ్రాంపల్లి వంటి పల్లెలు మరియు సాయుధ పోరాట బాట వీధి వీధిలో మెరిసే నెత్తుటి పూతోట, తలుస్తూ సిపిఎం ఆధ్వర్యంలో జరిపే శౌర్య యాత్ర ను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి కళాకారులు తమ కళా ప్రదర్శనలు చేస్తూ, ఉద్యమ పల్లెల్ని ,యోధుల సమాధుల్ని, స్మరించేందుకు ఆటపాటల్లో వారి ఆశయాలని, నెమరు వేసుకొని, రేపటి దిశగా నడిచేందుకు, నడిపించేందుకు శౌర్య యాత్రకు స్వాగతం పలకాలని అన్ని వర్గాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం చిట్యాల రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను, సిపిఎం మండల నాయకులు కత్తుల లింగస్వామి, ఎండి జహంగీర్, జోగు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి రాష్ట్రీయ పోషణ మాసం : సీడీపీఓ

నవతెలంగాణ-మిర్యాలగూడ

సెప్టెంబర్ 1 నుండి సెప్టెంబర్ 30 వరకు “రాష్ట్రీయ పోషణ మాసం” ను ఘనంగా నిర్వహించి,విజయవంతం చేయాలని సీడీపీఓ మమత ఆదేశించారు. పోషణ మాసం కార్యక్రమాలు నిర్దేశించబడిన షెడ్యూల్ ప్రకారం ,నిర్వహించాలని సూచించారు. పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా,మొదటి వారంలో, “రక్తహీనత’ అనే అంశం ఆధారంగా, పిల్లల కోసం రక్త హీనత శిబిరాలను ఏర్పాటు చేయాలని, యుక్త వయస్సులో ఉన్న కిశోర బాలికలకు రక్త హీనత శిబిరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య ,విద్యా,, మహిళా, శిశు సంక్షేమ శాఖల సమన్వయం తో నిర్వహించాలని కోరారు. రెండవ వారంలో, భాగంగా, “గ్రోత్ మానిటరింగ్” ప్రధాన అంశంగా ,పెరుగుదల పర్యవేక్షణ నిర్వహించి,అతి తీవ్ర లోప పోషణ (సామ్) ,తీవ్ర లోప పోషణ పిల్లల యొక్క పర్యవేక్షణ నిర్వహించవలసిందిగా, అదేవిధంగా 3 వ వారం లో “అనుబంధ ఆహారం” ముఖ్యమైన అంశంగా 6 నెలల లోపు పిల్లలకు తల్లిపాలు ఇవ్వాలని,6 నెలల తర్వాత అనుబంధ పోషకాహారం కొనసాగింపు కార్యక్రమంపై అవగాహన కల్పించాలని, తల్లిపాల యొక్క ప్రాముఖ్యత అవగాహన కుటుంబాలలో కలిగించాలని వివరించారు, అదేవిధంగా 4 వ వారం లో “ పోషన్ భీ పడాయి భీ” ముఖ్యమైన అంశంగా పిల్లల కు పోషణ తో పాటు, విద్య యొక్క ప్రాముఖ్యత పై అవగాహన కల్పించాలని, అంగన్వాడీ కేంద్రాలలో ప్రీ స్కూల్ విద్య (ఈసిసి ఈ) ను,లెర్నింగ్ కార్నర్ లను ప్రోత్సహించాలని వివరించారు.అదేవిధంగా 5వవారం లో గుర్తించిన వివరాలను మెరుగైన సాంకేతికత కోసం,ఎన్హెచ్టిఎస్, పోషన్ ట్రాకర్ యాప్ లలో పొందు పరచాలని, అదేవిధంగా పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా పతిజ్ఞ నిర్వహించి, అన్ని అంగన్వాడీ కేంద్రాలలో మొక్కలు నాటించాలని, స్థానికంగా దొరికే ఆహార పదార్థాల తో పౌష్టికాహారాన్ని తయారు చేసుకొనే పద్ధతులు తెలియపరచాలని,పౌష్టికాహారం యొక్క ప్రాముఖ్యత ను పాఠశాలలో, కళాశాలలో సెమినార్‌లు, వర్క్ షాప్‌లుని ర్వహించాలని వివరించారు. ఈ కార్యక్రమాలు ఈ నెల రోజులు షెడ్యూల్ ప్రకారం నిర్వహించి ,"పోషణ మాసం' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

మోస్తరుగా కురిసిన వర్షం

నవతెలంగాణ-అర్వపల్లి

మండల కేంద్రంలో పలు గ్రామాల్లో చిరుజల్లుల నుండి మోస్తరుగా కురిసింది. దీంతో చాలా రోజుల పాటు వర్షం కురవ కపోవడంతో ఎండిపోతున్న పంటలకు జీవం పోసింది. మండల కేంద్రంలోని స్థానిక కేజీబీవీ పాఠశాల ఆవరణ చుట్టు నీరు చేరింది పిల్లలు పాఠశాలలోకి పాములు చేరుతాయని భయాందోళన చెందుతున్నారు. గతంలో కూడా నీరు చేరి ఇబ్బందులకు గురయ్యారు. తమకు శాశ్వత పరిష్కారాన్ని చూపాలని కోరుతున్నారు.

ప్రభుత్వ విద్యారంగం బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలి



- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అల్లుబెల్లి నర్సిరెడ్డి

నవతెలంగాణ-మర్రిగూడ

ప్రభుత్వ విద్యారంగ బలోపేతంకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అల్లుబెల్లి నర్సిరెడ్డి అన్నారు.శనివారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో జరిగిన మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు దుమ్మెద బుచ్చయ్య పదవి విరమణ కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు.ప్రభుత్వ విద్య బాగుపడుతనే విద్యలో అంతరాలు తొలగిపోతాయని అన్నారు. శాసనమండలిలో తను ప్రస్తావించిన తర్వాతనే పారిశుద్ధ కార్మికులకు వేతనాలు ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు.గత రెండు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న నాలుగు డీ ఏలను మంజూరు చేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తానని అన్నారు. బావి జీవితం రిటర్మెంట్ అయిన తర్వాత ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణకు రిటర్మెంట్ ఉపాధ్యాయులు కూడా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూటీఎఫ్ కార్యదర్శి ఎం రాజశేఖర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ వెంకటేశం,ఎం .ఈ.ఓ గురువార్ రావు,జిల్లా కార్యదర్శి కె కృష్ణారెడ్డి,కే. యాదగిరి,ఎంఎన్ఓ నీరుడు అంజయ్య, ఉపాధ్యాయులు కృష్ణయ్య,కె.శ్రీనివాస్,కత్తి కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌గా బుచ్చిబాబు

నవతెలంగాణ-తిరుమలగిరి

సాధారణ బదిలీలో భాగంగా తిరుమలగిరి మున్సిపాలిటీ కమిషనర్‌గా విధులు నిర్వర్తిస్తున్న రామదుర్గారెడ్డి హాలియా మున్సిపాలిటీకి బదిలీపై వెళ్లారు. అదేవిధంగా ఇదే కార్యాలయంలో పనిచేస్తున్న మేనేజర్ యం. బుచ్చిబాబు కి ఎఫ్.ఎ.సి. కమిషనర్ గా బాధ్యతలు చేపట్టినారు . ఇట్టి కార్యక్రమములో మున్సిపల్ చైర్ పర్సన్ శాగంటి అనసూయ రాములు,వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, మరియు ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.